


# సూర్య

నేటి దినపత్రిక

ఉత్తరాంధ్ర

ఆదివారం 4-8-2024 పేజీలు 6

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


### కిడ్నాప్ కేసు

## పునర్విచారణను స్వాగతిస్తున్నా.

-హయగ్రీవ ప్రాజెక్టుతో సంబంధం లేదు -కక్ష గట్టి కుట్రపూరితంగా కేసులో ఇరికిస్తున్నారు -సీబీసిఎన్‌సి, దువ్వాడ ప్రాజెక్టుల్లో అక్రమాలు లేవు -ఏ విచారణకైనా సిద్ధం - మాజీ ఎంపీ ఎంవివి సత్యన్నారాయణ




**సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం,**

తన కుటుంబ సభ్యుల కిడ్నాప్ కేసును ప్రభుత్వం పునర్విచారణకు ప్రయత్నించడాన్ని తాను స్వాగతిస్తున్నానని, నిజాలను వెలికి తీయడం మంచిదేనని విశాఖ మాజీ ఎంపి, ప్రముఖ బిల్డర్ ఎంవివి సత్యన్నారాయణ అన్నారు. శనివారం విశాఖలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన అనంతరం ప్రతిపక్ష నేతలపై కక్ష పూరిత వ్యవహారాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని మీడియా సంస్థలు, ప్రభుత్వం కలిసి అన్యాయంగా, అమానవీయంగా తనపై దారుణంగా వ్యవహరిస్తున్నాయని ఆయన వాపోయారు. రౌడీషీటర్ హేమంత్ సంతకం లేని ఒక ఉత్తరాన్ని బయటికి తీసుకువచ్చి కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. హేమంత్ కు ఖరీదైన వాహనాలు, విల్లాలను తాను కానుకగా ఇచ్చానని చెబుతున్నారని అయితే అవి ఎక్కడున్నాయో చూపించాలని సవాల్ విసిరారు. హేమంత్ తో తనకు లావాదేవీలు ఉన్నాయని, తాను అతడితో సెటిల్మెంట్లు చేయించానని ఇష్టం వచ్చినట్టు ప్రచారం చేస్తున్నారని అదంతా కట్టుకథలేనన్నారు. హేమంత్‌కు తనకు మధ్య విభేదాలు రావడంతో కక్షగట్టి డబ్బుల కోసం నా కుటుంబాన్ని కిడ్నాప్ చేశాడని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఆ సంఘటనకు సంబంధించి "వాస్తవాలేంటో మాకు తెలుసు. ఎందుకంటే ఆ రోజున కిడ్నాప్ ఘటనతో బాధపడింది మేమే. ఆ బాధ ఏంటో నా భార్యకు నా కుమారుడికి తెలుసు, మా స్నేహితుడు జీవీ (ఆడిటర్) కి తెలుసు. దాదాపు వాళ్లు కిడ్నాపర్ల చేతిలో చచ్చి బతికి వచ్చారు. సరే... అయిందేదో అయిపోయింది అనుకున్నాం. కానీ ఇప్పుడు కొత్తగా విచారణ చేసి దీని వెనుక కారణాలేంటో బయటికి తీయాలని మళ్లీ మొదలుపెట్టారు. చాలా మంచిది... దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలేంటో అందరికీ చెపితే తాను సంతోషిస్తానన్నారు. ఆ రోజున సీఐ నుంచి ఏసీపీలు, డీసీపీలు, సీపీ అందరూ ఎంక్వైరీ చేశారు. జరిగిన ఘటనలపై ఆధారాలతో రిపోర్టు తయారుచేసి కోర్టుకు అందించారన్నారు. ఇక మరీ దారుణంగా హేమంత్ కు నాకు సంబంధాలు చెడడం వల్లే ఈ కిడ్నాప్ జరిగిందని కొందరు పని గట్టుకుని ప్రచారం చేస్తున్నారని 12 ఇళ్ల స్థలాలు, 5 విల్లాలు, 5 కార్లు నేను ఇచ్చానని... మా కోడలు తండ్రి సత్యనారాయణ బెంగళూరులో ఉంటారు. ఇక్కడ వ్యవహారాలతో వారికేమీ సంబంధం లేదని, కానీ ఆయనను కూడా ఇందులో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశారు. బెంగుళూరులో ఉన్న ఆయన హేమంత్ కు ఎందుకు గిఫ్ట్ లు ఇవ్వాల్సి వస్తుందో కాస్త అయినా ఆలోచించాలని ఎంవీవీ సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తాను జిల్లాలో ప్రముఖ బిల్డర్‌గా వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను తప్ప తాను ఏ అక్రమాలకు పాల్పడలేదని వివరించారు. దువ్వాడలోని ఎంవివి, ఎం కె గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణ వ్యవహారంలో తాను లీగల్‌గా వ్యవహరించాను తప్ప ఏ అక్రమాలకు పాల్పడలేదని వివరించారు. తాను నిర్మించిన రెండువేల ఫ్లాట్‌లలో యజమానులకు మిగతా 2లో

## యలమంచిలి వైసీపీలో ముసలం!

-నియోజక ఇన్‌చార్జ్ ఎవరో తెలియని వైనం -నిరుత్సాహంలో కేడర్ -వైసీపీ చెక్కుల పంపిణీ విషయంలో వివాదం -సుకుమారవర్మ చేతులు మీదుగా చెక్కు పంపిణీతో అలిగిన బొడ్డేడ -యలమంచిలి వైసీపీకి దిక్కెవరంటున్న కేడర్





**యలమంచిలి, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీలో ముసలం చోటుచేసుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందాక ఆయా పార్టీలో నైరాశ్యం అలుముకుంది. ఎమ్మెల్యేగా ఓటమి చెందాక యువీ రమణమూర్తి రాజు (కన్నబాబు) రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే తాను వైఎస్సార్సీపీలోనే వుంటానని కార్యకర్తలకు అండగా వుంటానని భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో తన కుమారుడు మాజీ డీసీపీబీ చైర్మన్ సుకుమారవర్మ(తేజ) రాజకీయ భవితవ్యాన్ని మాత్రం ప్రకటించలేదు. ఈ నేపధ్యంలో అడపాదడపా నియోజకవర్గంలో కన్నబాబు రాజు, సుకుమారవర్మలు పర్య టించి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే ఏ కష్టం వచ్చినా ఎవరికి చెప్పుకోవాలో తెలీని పరిస్థితి కార్యకర్తల్లో నెలకొంది. ఇక వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, కన్నబాబురా జుల మధ్య గ్రూపు రాజకీయాలున్నాయి. ఎన్నికల ముందు బొడ్డేడ వర్గం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల్లో చేరిపోయారు. ఇప్పుడు బొడ్డేడకు పెద్దగా వర్గం లేకుండా పోయింది. దీంతో ఆ యన రాజకీయంగా పెద్దగా యాక్టివేట్గా వుండటం లేదని వైసీపీ వర్గాలే చెబు తున్నాయి. పదిరోజుల క్రితం కొప్పు గొందు పాలెంలో హత్యకు గురైన బాలి క కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షలు వైఎస్సార్సీపీ నుంచి మంజూరు కావడం ఆయా నగదును బాధిత కుటుంబం బ్యాంకు ఖాతాకు జమచేయడం జరిగింది. కానీ ఇలా జమ చేసిన నాలుగైదు రోజుల తర్వాత బాధిత కుటుంబ సభ్యులకు సుకుమారవర్మ చేతులు మీదుగా చెక్కు అందజేసారు. దీనిపై తనకు సమాచారం ఇవ్వకపోవడం సరికా దని బొడ్డేడ అభిప్రాయపడి ఆవేదన వ్య క్తం చేసినట్లు ఆయా పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ చెక్కు పంపిణీ కన్న బాబురాజు, బొడ్డేడల మధ్య దూరాన్ని పెంచిందని, దీనికి కారణం పార్టీ అధి ష్టానమేనని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు.

**ముంచుకొస్తున్న ఎమ్మెల్సీ ఎన్నిక.**

ఈ నెల 30న ఎమ్మెల్సీ ఎన్నిక ఉంది. ఓటు హక్కు గల ప్రజా ప్రతినిదులు ఎక్కువగా వైఎస్సార్సీపీకే మిగతా 2లో

## మధ్యాహ్నం భోజనం రుచి చూసిన కలెక్టర్



**విశాఖపట్నం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పౌష్టిక విలువ లతో కూడిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ నిర్వాహకులను ఆదేశించారు. శనివారం ఉదయం వన్ టౌన్ (పాత పోస్టాఫీస్) పరిధిలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తనిఖీలో భాగంగా పిల్లల హాజరు పట్టీలను, అక్కడ మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు పెట్టే భోజనం నాణ్యతను పరిశీలించి, రుచి చూశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పౌష్టిక విలువలు కలిగిన భోజనాన్ని సమకూర్చాలని, నిర్ణీత సమయానికి అందజేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని కలెక్టర్ గుర్తుచేశారు. కాసేపు వివిధ తరగతుల విద్యార్థులతో మమేకమైన ఆయన అక్కడ అందుతున్న విద్య గురించి, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పరిసరాలను, అక్కడ పరిస్థితులను గమనించి, ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



**పార్వతీపురం రూరల్, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో విష జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా రక్త పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. మండలంలోని డోకి శీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వరాలు కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడారు. అక్కడ ఉన్న తానవలస గ్రామ చిన్నారులకు దగ్గర ఉండి అర్ డి టి రక్త పరీక్షలు నిర్వహించి ఫలితాలను పరిశీలించారు. మలేరియా జ్వరం అని తేలడంతో వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని,అదే గ్రామంలో మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు తీవ్రం కాకుండా అనుమానితులను స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి జ్వరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసరమున్న చోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మందుల నిల్వలపై ఆరా తీశారు. లేబర్, జనరల్ వార్డు, ఆపరేషన్ గదులను పరిశీలించారు. ఆసుపత్రిలోని రన్నింగ్ వాటర్ సౌకర్యం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరిజనులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టుపక్కల వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అప్పుడే రోగాల బారిన పడకుండా ఉంటామని అవగాహన కల్పించారు. తల్లితండ్రులు వారి వారి పిల్లలను వారి వెంట పనులకు తీసుకువెళ్లదని ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్షాకాల సీజన్లో అధికారి యంత్రం మిగతా 2లో

## దివ్యాంగులకు అండగా ఉంటాం..

-దివ్యాంగుల విజయాలు ప్రపంచానికే ఆదర్శం -సామాజిక అధికార శివిర్ సేవలు శ్లాఘనీయం -పౌర విమానయాన శాఖ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు



**శ్రీకాకుళం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** నిరాశ, నిస్పృహ వద్దని దివ్యాంగుల విజయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని పౌర విమానయాన శాఖ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. నగరంలోని సన్‌రైజ్ హోటల్ లో దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కోసం 'సామాజిక అధికార శివిర్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రధాన మంత్రి ఆధ్వర్యంలో చివరి వ్యక్తికి సేవ చేస్తూ వారిని సమాజంలోని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి సాధికారత కల్పించేందుకు కృషి చేస్తోందని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్లకు సాధికారత, గౌరవప్రదమైన జీవనాన్ని నిర్ధారించడం, దేశవ్యాప్తంగా సమ్మిళిత సమాజం కోసం దృక్పథాన్ని నిర్మించడం ఈ శిబిరాల నిర్వహణా ముఖ్య లక్ష్యమని మిగతా 2లో

## ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా నిర్మాణాలు

రెవిన్యూ హెచ్చరిక బోర్డులు పెట్టిన అక్రమణ దారులు బేఖాతరు



**భీమునిపట్నం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** మంగమారిపేట 314 సర్వే నెంబరు కొండపై ఆక్రమణతో పక్క భవనాలు నిర్మిస్తున్నారు. రోడ్డు కిందపైకి కొండను చదును చేసి 20 మంది పునాదులు వేసి నిర్మాణాలు చేస్తున్నారు. ఈ విషయం రెవెన్యూ దృష్టికి వచ్చి హెచ్చరిక బోర్డులు పెట్టిన ఆక్రమణ బేకాతరు చేస్తున్నారు. భీమిలి బీచ్ రోడ్డు మంగమారిపేట ప్రాంతంలో స్థలం గజం 25000 ధర పలకడంతో కొండపై చదును చేసి మూడు నాలుగు సెంట్లు స్థలంలో పునాదులు నిర్మించారు. ప్రభుత్వ పరంగా స్థలాలు కేటాయిం చకుండా స్థానిక నాయకులు ప్రోత్సాహంతో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మించుకున్న వారు పేదవారు కారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి అందులో నిర్మాణాలు చేపట్టి విక్రయించడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ పరంగా అధికారికంగా మంజూరు చేసిన పట్టాలు, అక్కడ జరిగిన నిర్మాణాలు పరిశీలిస్తే వాస్తవం బయటపడుతుంది. లక్షలు విలువ చేసే స్థలాలు రెండు, మూడు లక్షలు వెచ్చించి ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి పక్కా నిర్మాణాలు చేపట్టడం పరిపాటి గా మారింది. అక్కడ ఒక కాలనీ మత్స్యకారులకు కేటాయించిన స్థలాలు బడా వ్యక్తులు చేతికి చేరి పెద్ద భవనాలు, మల్టీ స్టార్ భవనాలు నిర్మించారు. ఇలా అనుమతి లేని భవనాలు తో జీవీఎంసీ కోట్ల రూపాయలు ఆదాయం కోల్పోతుంది. చాలా భవనాలు అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో నిర్మించినవే. అక్కడ పరిస్థితి చూస్తే అసలు ప్రభుత్వం ఉందా మిగతా 2లో





## ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి

-ఎస్సీ కాలనీలకు త్రాగునీటి సరఫరాకు చర్యలు -విజిలెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అంబేద్కర్ -కేసులను త్వరగా విచారిస్తాం : ఎస్పి వకుల్ జిందాల్




**విజయనగరం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఎస్సి, ఎస్టిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, బాధితులకు అండగా నిలుస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హామీ ఇచ్చారు. ఎస్సి కాలనీలకు త్రాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా జిల్లాలోని ఎస్సి కాలనీలను పరిశీలించి, త్రాగునీటి సదుపాయం ఉన్నదీలేనిదీ మూడు వారాల్లో తమకు నివేదిక అందజేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి విజిలెన్స్, మోనటరింగ్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. గత సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై తీసుకున్న చర్యలను, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి బి.రామానందం ముందుగా వివరించారు. అనంతరం జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అనధికార సభ్యులు కమిటీముందుంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో ఎస్సిలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి మోనటరింగ్ కమిటీ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రతినెలా చివరి పనిదినం మిగతా 2లో

## భీమిలి అభివృద్ధిపై మంత్రి నారాయణతో చర్చించిన గంటా




**విశాఖపట్నం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** మున్సిపల్ మంత్రి పి.నారాయణతో ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం భేటీ అయ్యారు. భీమిలి నియోజకవర్గంలోని వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ కోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. విశాఖలో ఎం.వి.పి.కాలనీ మాదిరిగా భీమిలి - భోగాపురం మధ్య ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలతో అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా హౌసింగ్ టౌన్ షిప్ అభివృద్ధి చేయాలన్నారు. బీచ్ రోడ్డు నుంచి జాతీయ రహదారి వరకు కనెక్టింగ్ రోడ్లు, భీమిలి ప్రధాన రహదారుల మిగతా 2లో

## జనసేన నేతలతో వంశీకృష్ణ భేటీ

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**విశాఖపట్నం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** క్రియాశీలక సభ్యత్వం, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులు ,పార్టీ విధివిధానాలు తో పాటు పలు అంశాల పై సమావేశంలో చర్చ విశాఖ జిల్లా జనసేన పార్టీ వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లతో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య సమావేశం శివాజీ పాలెం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జానసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గాల్లో క్రియాశీలక సభ్యత్వం అత్యధికంగా నమోదు కావడానికి ఇన్చార్జిలు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని మిగతా 2లో



## ఊరుకి మేలు చేసే కమిటీ కుర్రాళ్ళు

నిర్మాత నిహారిక కొణిదెల

**విశాఖపట్నం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు' యూనిట్ శనివారం విశాఖలో సందడి చేసింది. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. ఆగస్ట్ 9న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా మిగతా 2లో



### కిడ్నాప్ కేసు

# పునర్విచారణను స్వాగతిస్తున్నా..

(మొదటి పేజీ తరువాయి)

250 ప్లాట్లు, పది కోట్ల రూపాయలు అధికారికంగా ఇచ్చానని ఆయన స్పష్టం చేశారు. సిరిపురంలోని సిబిసిఎన్‌సి స్థలంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు వ్యవహారానికి సంబంధించి టీడీఆర్ బాండ్ల జారీలో తాను అక్రమాలకు పాల్పడినట్టు కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2041 మాస్టర్ ప్లాన్ నిబంధనలకు లోబడి జీవీఎంసీ సీబీఎన్‌సీ స్థలాన్ని సేకరించి అందుకు తగ్గట్టుగా టీడీఆర్ బాండ్లు జారీ చేసిందని ఆ బాండ్లు సదరు స్థల యజమానుల పేరిట జారీ చేసిందని స్పష్టం చేశారు. ఇందులో తాను అక్రమాలకు పాల్పడింది ఎక్కడ అని ప్రశ్నించారు.

# యలమంచిలి వైసీపీలో ముసలం!

(మొదటి పేజీ తరువాయి)

చెందినవారున్నారు. అయితే వీరిని తమ వైపుకు తిప్పుకునేందుకు ఎన్డీఏ కూటమి ప్రణాళికలు రూపొందిస్తుంది. ఈ నేపద్యంలో వైసీపీ విజయనగరం జిల్లాకు చెందిన బొత్స సత్యన్నారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ ప్రకటించింది. ఇలాంటి తరుణంలో పార్టీ అధిష్టానం దృష్టి సారించి యలమంచిలి నియోజకవర్గంలో వైసీపీ తీరును మెరుగుపరచాలని నియోజకవర్గ ఇన్చార్జ్‌ను ప్రకటించి యాక్టివేట్ చేయాలని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు

# భీమిలి అభివృద్ధిపై మంత్రి నారాయణతో చర్చించిన గంటా

(మొదటి పేజీ తరువాయి)

విస్తరణ, మధురవాడ పీఎం పాలెం, కొమ్మాది జంక్షన్ల వద్ద ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, భీమిలి, తగరపువలసల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం, భీమిలి చిల్లపేట చెరువు అభివృద్ధి తదితర అంశాలను చర్చించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ అభివృద్ధి చేయాలని చెప్పారు. సింహాచలం బి.ఆర్.టి.ఎస్. రోడ్డు బాధితులందరికీ స్యూరిటీని కమిటీ మినిట్స్ లో పేర్కొన్నట్టు అధిక మార్కెట్ రేటు ధృవీకరిస్తూ టీడీఆర్ లను మంజూరు చేయాలన్నారు. భీమిలి మేనిఫెస్టోలో పేర్కొన్న అభివృద్ధి అంశాలు పట్ల మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు.

# ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

లేదా అనే అనుమానం కలగక తప్పదు. తిమ్మాపురం ప్రాంతంలో ఆక్రమణలకు అడ్డు కట్టలేదు. రెవిన్యూ మొక్కుబడిగా హెచ్చరిక బోర్డులు పెట్టి చూసి చూడనట్లు ఊరుకుంటున్నారు. భోగాపురం విమానాశ్రయం నుంచి విశాఖపట్నం పోర్టు వరకు బీచ్ రోడ్డు 200 అడుగులు విస్తరణ పరిస్థితుల్లో బీచ్ రోడ్డు కొండప్రాంత స్థలాలకు విపరీతమైన రేట్స్ పలుకుతున్నాయి.

# జనసేన నేతలతో వంశీకృష్ణ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈనెల 11వ తేదీ నుంచి జనసేన పార్టీ విశాఖ నగర పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుందని, అదేవిధంగా ముఖ్యమైన సమావేశాలు, పార్టీ సమావేశాలు జరుపుకోవడానికి పార్టీ కార్యాలయం వేదిక ఉపయోగపడుతుందని తెలియజేశారు. పార్టీ పదవుల్లో , పార్టీ నామినేటెడ్ పదవులలో పార్టీకి మొదటి నుంచి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత కల్పించాలని, అధ్యక్షులు వారి సూచనలు పాటించాలని తెలిపారు. పార్టీ విధి విధానాల ప్రకారం,నియమనిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ కొన తాతారావు గారు, ఈస్ట్ ఇన్చార్జి సత్యనారాయణ గారు, నార్త్ ఇన్చార్జి శ్రీమతి ఉషాకిరణ్, భీమిలి ఇన్చార్జి సందీప్, వెస్ట్ ఇన్చార్జి శ్రీమతి ప్రశాంతి, సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలకు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్కడ మురికి నీరు నిల్వ ఉండకుండా దోమలు ఉత్పత్తికి అవకాశం లేకుండా ఎప్పటికప్పుడు పిచికారి చేయిస్తూ ఉండాలని కార్యదర్శులకు సూచించారు.ఆరుబయట మల విసర్జన విడనాడి వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించుకోవాలని, ప్రభుత్వ పరంగా లబ్ధిదారులకు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. నేటికీ గిరిజన ప్రాంతాల్లో చాలామంది నాటు మందుని రోగాలకు ఉపయోగిస్తున్నారని వారిలో చైతన్యం తీసుకొచ్చి ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యమందేలా చూడాలన్నారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, హాజరు ను ఆరా తీశారు. కొంత మంది చిన్నారులు హాజరు కాకపోవడానికి గల కారణాలు ఆరా తీశారు. క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని గ్రామ సర్పంచ్, గ్రామస్తులను కలెక్టర్ కోరారు. గ్రామంలోని తాగునీటి పథకం, నూతన అంగన్వాడీ కేంద్రం మంజురుచేయాలని కోరగా, ప్రతిపాదన నివేదికలు అందిన వెంటనే మంజూరు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడంగి దిబ్బన్న, ఎంపీడీవో షేక్ అబ్దుల్ జావేద్, సహాయ మలేరియా అధికారి డి .సూర్యనారాయణ, పి ఓ ఆర్ బి కె రఘు, పీహెచ్ సి వైద్యులు డా, ఐశ్వర్య, దా, కౌశిక్, వీఆర్వో మనోజ్ చౌదరి, ఏఎన్ఎం విజయ శైలజ, తదితరులు పాల్గొన్నారు. సాలూరు పి. హెచ్ సిను సందర్శించిన కలెక్టర్: ప్రజా సమస్య వేదిక కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్ ఆకస్మికంగా పీహెచ్ ఎన్నో సందర్శించారు. చికిత్స పొందుతున్నారు వాళ్ళతో మాట్లాడి అందుతున్న సేవలు పై ఆరా తీశారు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వేరే ఆసుపత్రిలో రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు గర్భిణీల రక్తహీనత మూలంగా ప్రసవ సమయంలో ఇబ్బందులు అవుతున్నాయని ముఖ్యంగా గిరిజనులు ప్రసవంలో అనేకమంది మృత్యువాత పడుతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు అలాగే అంగన్వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా తీసుకువచ్చి పౌష్టికాహారం అందేలా చూడాలని రక్త నిలవలు ఉండే జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు త్వరలో 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయని రోగుల తాకిడిదృష్ట తాత్కాలిక షర్టు కోసం పది లక్షలు మంజూరు చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు గిరిజన ప్రాంతాల్లో మలేరియా డెంగ్యూ బారిన ఎవరూ పడకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వైద్యులకు సూచించారు

# దివ్యాంగులకు అండగా ఉంటాం..

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. వికలాంగులకు సమాన అవకాశాలను అందించడం, ఉత్పాదక, సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితాలను గడపడానికి వీలు కల్పించడం దీని ప్రధాన ధ్యేయమని చెప్పారు. ఈ సహాయక పరికరాలతో లబ్ధిదారులను స్వావలంబనగా మార్చడం, సమాజంలోని ప్రధాన స్రవంతిలో కలిసిపోయేలా వారిని శక్తివంతం చేయడమే ఉద్యేమని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రంగంలోనూ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం, అవలంబించడంపై అధిక ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. తదనుగుణంగా దివ్యాంగుల కోసం నాణ్యమైన సహాయాలు, సహాయక పరికరాలను ఉత్పత్తి చేయడానికి మంత్రిత్వ శాఖ అనేక కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. సాధించాలన్న తపన ఉంటే అంతా సమానమేనని అంగవైకల్యం కేవలం శరీరానికే కానీ మనసుకు కాదని మనసుంటే మార్గముంటుందని దివ్యాంగులు పట్టుదలతో రాణించి ముందడుగు వేయాలని చెప్పారు. శారీరక అవయవ లోపం ప్రతిభకు అడ్డు కాదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. సామాజిక అధికార శివిర్ ద్వారా అందిస్తున్న కృత్రిమ అవయవాలతో దివ్యాంగుల మోముల్లో ఆనందం కన్పిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులోనూ తీసి పోరని చెప్పారు. వారు ఆర్టీసీ బస్సుల్లో సులువుగా ప్రయాణించేందుకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమ నిధుల్లో కనీసం మూడు శాతం దివ్యాంగుల అభ్యున్నతి కోసం ఖర్చు చేసేలా సర్కులర్ జారీ చేస్తామని వెల్లడించారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం, నరసన్నపేట శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి లు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.3వేల నుంచి రూ.6వేలకు పెన్షన్ పెంచిందని, ఈ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతోందని కొనియాడారు. దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా, వారిలో స్కిల్ డెవలప్మెంట్ లాంటి సంస్థలతో నైపుణ్యాలను పెంపొందించి స్వశక్తితో స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తామని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా సుమారు 479 మందికి 823 ఉపకరణాలను ఒక్క రోజే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కవిత, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ఉజ్వల్, మెప్మా పిడి కిరణ్ కుమార్, జిల్లా ఉపాధి కల్పన అధికారి సుధ, టూరిజం అధికారి నారాయణరావు, సెట్ శ్రీ సీఈఓ ప్రసాదరావు, కింజరాపు హరిప్రసాద్, ఆలింకో కోఆర్డినేటర్ రవిశంకర్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమణమూర్తి, జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు తదితరులు హాజరయ్యారు.

# ఊరుకి మేలు చేసే కమిటీ కుర్రాళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం ఎంవిపి కాలనీ గాది రాజు ప్యాలెస్ లో జరిగిన ప్రెస్ మీట్ లో నిహారిక కొణిదల తో పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. చిత్రం నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ, ఈ సినిమా ఈనెల 9 న విడుదల అవుతుంది అన్నారు. అనుదీప్ దేవ్ వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసించారు. ఆర్ ఆర్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా వచ్చాయి అన్నారు. సాయి కుమార్ కీలక పాత్ర లో కనిపిస్తారు అన్నారు. ఇది 1990 దశకంలో కథాంశం అన్నారు. తాను కూడా 90 కిడ్ కావడంతో వంశీ చెప్పిన కథకు కనెక్ట్ అయ్యాను అన్నారు. నాన్న, వాళ్ళు గోదావరి జిల్లా అయినా తాను పుట్టి పెరిగినది హైదరాబాద్ అన్నారు. నాన్న కథ విని బాగా కనెక్ట్ అయ్యారు అని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ జాతర బ్యాక్ డ్రాప్ తో కథ నడుస్తుంది అన్నారు. కథానుసారం కొత్త నటీనటులను తీసుకున్నాం. ఇందులో ఐదుగురు అమ్మాయిలు, 11 మంది యువకులు వుంటారు అన్నారు. కులాలు రిజర్వేషన్లు కొంచెం టచ్ చేశాం అన్నారు. వ్యవస్థ ఎలా ఉంటుంది అన్నది ఈ సినిమాలో చూపించాం అన్నారు. పంచాయితీ ఎన్నికలలో రాజకీయాలు ఎలా వుంటాయి అన్నది చిత్రంలో చూపించాం అని పేర్కొన్నారు. ఇది భావోద్వేగాలు, డ్రామతో కూడిన చిత్రం అన్నారు. సినిమా టీజర్, ట్రైలర్ లకు ఇప్పటికే మంచి స్పందన వచ్చింది అన్నారు. విశాఖ తో తనకు మంచి అనుబంధం వుంది అన్నారు. తన తొలి సినిమా షూటింగ్ విశాఖలో జరిగింది అన్నారు. విశాఖ కు చెందిన ప్రసాద్, సందీప్, రుషిక తదితరులు ఇందులో నటించారు. అమలా పురం, గన్న వరం ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ప్రతి మనిషి జీవితంలో జరిగే సంఘటనలు ఇందులో వుంటాయి. పెద్దోడు పాత్ర అందరినీ ఆకట్టుకునే విధంగా వుంటుంది. ఈ సినిమా పూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అన్నారు. చిత్రం నటుడు ప్రసాద్ మాట్లాడుతూ, తాను ఇందులో పెద్దోడు పాత్ర చేశాను అన్నారు. కామెడీ , ఏమోషన్స్ తో కూడిన చిత్రం అన్నారు. కో ప్రొడ్యూసర్ ఫ ని మాట్లాడుతూ ప్రతి ఊరు వాడలో ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. విశాఖలో ప్రమోషన్ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో చిత్ర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మన్యం రమేష్, చిత్రం నటీనటులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

రోజు సివిల్ రైట్స్‌డేగా నిర్వహించాలని, దీనివల్ల చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. అనధికార సభ్యుల విజ్ఞప్తి మేరకు, జిల్లాలోని అన్ని ఎస్‌సి కాలనీలకు జలజీవన్ మిషన్ లేదా ఇతర పథకాల నుంచి త్రాగునీటి సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అవసరమైన ఎస్‌సిలకు ప్రత్యేక శ్మశానవాటికల నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని ఆర్‌డిఓలను ఆదేశించారు. దీనికోసం అన్నిఎస్‌సి కాలనీల్లో సర్వే నిర్వహించాలని సూచించారు. సాంఘిక, గిరిజన సంక్షేమ వసతి గృహాలను సర్వే చేసి, అక్కడ ఉన్న సదుపాయాలు, సమస్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అట్రాసిటీ కేసుల్లో సాక్ష్యం చెప్పడానికి వచ్చే సాక్షులకు కూడా టిఏ, డిఏలు అందజేయాలని సూచించారు. వచ్చే సమావేశానికి ప్రజాప్రతినిధులంతా హాజరయ్యేలా చూడాలన్నారు. జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టిలకు గరిష్ట ప్రయోజనం కల్గించే విధంగా మోనటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ, గతేడాది అక్టోబరు 10 నుంచి ఈ ఏడాది జూన్ 30 వరకు జిల్లాలో మొత్తం 66 ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో 41 కేసుల్లో దర్యాప్తు కొనసాగుతోందని, 9 కేసులు ట్రయిల్‌కోర్డులో పెండింగ్‌లో ఉన్నాయని, 16 కేసులను రిఫర్ చేయడం జరిందని వివరించారు. చట్టప్రకారం బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నామని, ప్రతీనెలా అట్రాసిటీ కేసులపై సమీక్షిస్తున్నామని చెప్పారు. అట్రాసిటీ కేసుల్లో వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎస్‌పి తెలిపారు. డిఆర్‌ఓ ఎస్‌డి అనిత మాట్లాడుతూ, ఇప్పటివరకు నమోదైన అట్రాసిటీ కేసుల్లో బాధితులకు అందించిన పరిహారాన్ని, పెండింగ్ కేసుల సంఖ్యను వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, సోషల్ వెల్ఫేర్ డిడి బి.రామానందరం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి, కమిటీ అధికార సభ్యులు జిల్లా బిసి సంక్షేమాధికారి సందీప్‌కుమార్, మెప్మా పిడి సుధాకరరావు, మత్స్యశాఖ డిడి నిర్మలకుమారి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, అనధికార సభ్యులు బొంగ భానుమూర్తి, రేజేటి జయరావు, రెట్టంగి గోపాల, ఆర్‌డిఓలు, డిఎస్‌పిలు, పలువురు జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయండి

## మత్స్యకార సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు వినతి



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ శాంతా మణి మత్స్యకారుల సంక్షేమ సంఘానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కేవిటి ఎర్రయ్య ఆధ్వర్యంలోని కార్యవర్గ సభ్యులు,సంఘ సభ్యులు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిని క్యాంపు కార్యాలయంలో కలిసి, పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువతో సత్కరించారు. మత్స్యకారుల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వానికి తమ విజ్ఞాపనను తెలియజేయాలని, పేద వర్గాలుగా ఉన్న తమను ఆదుకునేందుకు ప్రభుత్వ చర్యలు చేపట్టే విధంగా కృషి చేయాలని, శాసనసభ్యులకు సంఘం తరఫున వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంక్షేమ సంఘ సభ్యులతో పాటు నరసన్నపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యాత్రలో గాయపడిన గురు నాయుడును పరామర్శించిన జనసేన నాయకులు



**బొబ్బిలి, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** ప్రముఖ తెలుగుదేశం నాయకులు పామూటి గురు నాయుడు కేదార్నాథ్ యాత్ర నుంచి వస్తున్న దారి లో గాయపడ్డారు. ఆయన ను శనివారం జనసేన పార్టీ బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జీ గిరడ అప్పలస్వామి బొబ్బిలి జనసేన పార్టీ నాయకులు పెద్దింటి మనోజ్ కుమార్ ( బాబీ) పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు నాయుడు త్వరగా కోలుకోవాలని తెలిపారు.

# కేంద్రమంత్రిచే దివ్యాంగులకు, వృద్ధులకు ఉపకారణాలు పంపిణి



**శ్రీకాకుళం/నరసన్నపేట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం సన్రైజ్ హోటలలో వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆలింకో) సహకారంతో 479 మందికి వికలాంగులకు రూ.73.32 లక్షలు విలువచేసే 823 సహాయ ఉపకరణాలను పంపిణి చేసిన కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు మరియు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవికృష్ణరాజులా ఇంజినీర్లు పని చేయాలి

## జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్



**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ ప్రధాన ఇంజినీరుగా నగరానికి ఆదర్శనీయమైన అనేక సేవలు అందించి, అందరి మన్ననలు పొంది ఉద్యోగ విరమణ చేసిన పి.రవి కృష్ణరాజు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.రవికృష్ణరాజు సన్మానసభను అధికారులు, ఇంజినీర్లతో కలిసి నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన ఇంజినీర్ గా పి.రవికృష్ణరాజు సేవలు జీవీఎంసీ ఇంజినీర్లకు, అధికారులకు అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచాయన్నారు. రవికృష్ణ రాజు మంచి విద్యావంతులని, సానుకూల వైఖరి కలవారని జీవీఎంసీలో ప్రధాన ఇంజనీర్ గా మూడు సంవత్సరాల కాలం విధులు నిర్వహించి ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి, తన విభాగంలో వారందరికీ స్ఫూర్తిదాయకమైన సలహాలను, అందుకు రవికృష్ణ రాజు మార్గదర్శకాలను ఉదాహరణగా తీసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఆయన మున్సిపల్ ఇంజనీరుగా పలు మున్సిపాలిటీలలో, కార్పొరేషన్ లలో పనిచేసి తనదైన ప్రత్యేక ముద్రను వేశారని అలాగే జీవీఎంసీ లో కూడా ఆయన సేవలు చిరస్మరణీయమని, శేష జీవితం ఆనందంగా కుటుంబంతో గడపాలని కోరుకుంటూ కమిషనర్ రవికృష్ణరాజును పూలమాల, దుశ్శాలువ తో సత్కరించి జ్ఞాపికను బహుకరించి సన్మానించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ప్రధాన ఇంజినెరు రవికృష్ణరాజు మాట్లాడుతూ జివిఎంసి నందు తన అందించిన సేవలకు సహకరించిన జివిఎంసి అధికారులకు, ఇంజినీర్లకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ విధి నిర్వహణలో సలహాలు, సూచనలు కోరిన ప్రతీ ఒక్కరికి సహకరిస్తానన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ కుమార్, అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, పి.డి.యు.సి.డి ఫణిరామ్, కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు, వార్డు కార్యదర్శులు, డిపిఓలు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో తల్లిపాల ప్రాముఖ్యితపై ర్యాలీ



**అరకులోయ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని రవ్వలగుడ, మాడగడ గిరిజన గ్రామాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అరకులోయ ప్రాజెక్ట్ అధికారిణి, సూపర్వైజర్ల సూచనల మేరకు గ్రామాలలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. డబ్బా పాలు వద్దు, తల్లిపాలు ముద్దు, తల్లిపాలు అమృతం అనే నినాదంతో గిరిజన గ్రామాల్లో ర్యాలీ కొనసాగింది. అరకులోయ,మాడగడ సెక్టర్ల ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ, పార్వతి తల్లిపాల విశిష్టత,ప్రాధాన్యతలను గిరిజన గర్భిణీలు, బాలింతలు, మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి శారద మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యానికి కావాల్సిన అన్ని పోషక విలువలు తల్లిపాలలో ఉంటాయని ఆమె తెలిపారు. పుట్టిన బిడ్డ ఎదుగుదలకు, రక్షణకు, ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడుతుందన్నారు. తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి అధికంగా పొందవచ్చని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి శారద చెప్పారు. ఈ కార్యక్రమంలో రవ్వలగుడ అంగన్వాడి కార్యకర్త పార్వతి,ఆయా కిల్లో.శాంతి, మాడగడ అంగన్వాడి కార్యకర్త, సహాయకురాలు, గర్భిణీలు, బాలింతలు, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు,గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# సార్వత్రిక విద్యాపీఠం అడ్మిషన్లు ప్రారంభం




**అరకులోయ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలో సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ పాఠశాల) అడ్మిషన్లు ప్రారంభమైనట్టు స్థానిక మండల విద్యాశాఖ అధికారి మోహన్ రావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఇంటర్మీడియట్, పదవ తరగతిలో చేరడానికి ఆసక్తి కనపరిచే అభ్యాసకులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలయ్యిందని ఆయన చెప్పారు. ఏపీ ఓపెన్ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో చేరడానికి ఈనెల 2వ తేదీ శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని, ఈ మేరకు అభ్యాసకులు ఈనెల 27వ తేదీ మంగళవారం లోగా దరఖాస్తులు పెట్టుకోవచ్చని ఆయన తెలిపారు. 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి 14 సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతిలో, 15 సంవత్సరాలు పూర్తయిన వారు ఇంటర్మీడియట్ లో చేరడానికి అర్హులని ఆయన తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా ఏపీ ఓపెన్ పాఠశాలలో ప్రవేశం పొందవచ్చు అన్నారు. సార్వత్రిక విద్యాపీఠం కోర్సులో నమోదుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పూర్తి సహకారాన్ని అందించి విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి మోహన్ రావు కోరారు. ఈ అభ్యసనానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోగోరేవారు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# ఇండి గ్యాప్ పొలంబడితో అధిక దిగుబడులు



**మెలియాపుట్టి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం ముకుందాపురం గ్రామంలో యాజమాన్య పద్ధతులతో పొలంబడి కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి దాన కర్ణుడు శనివారం తెలియజేశారు. తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి సాధన లక్ష్యంగా పొలంబడి కార్యక్రమ నిర్వహించామన్నారు. రసాయనక అవశేషాలు లేని పంట ఉత్పత్తిని అధిక మొత్తంలో సాధన దిశగా ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు అధిక మొత్తంలో వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుల పొలంలో వరి నార్లు తుంచుట, సుడోమోనాస్ ఫ్లోరిసెన్సుతో వరి నారు వేర్లు శుద్ధి చేయుట, వరుసలలో వరి నాటడం, వరి పొలంలో కాలిబాటలు తీసే విధానాన్ని పొలంబడి ప్లాట్ లో క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటకు చీడపీడలు నుండి రక్షించుకోవచ్చని అలాగే అధిక దిగుబడి సాధించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఝాన్సి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# యువత - భవిత - బాధ్యత

## డైట్‌లో ఉజ్వల భవిష్యత్తు కోసం వ్యక్తిత్వ వికాస సెషన్




**అనకాపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** దాడీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కెరీర్ గైడెన్స్ సెల్ ద్వారా వ్యక్తిత్వ వికాస సెషన్‌ను శనివారం నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులకు శిక్షకుడు, క్రియేటర్ కృష్ణ (వ్యక్తిత్వ వికాస శిక్షకుడు) విద్యార్థులను సరదా కార్యకలాపాలతో నిమగ్నం చేశారు. అనంతరం ఇంజనీరింగ్ కెరీర్‌లో వ్యక్తిత్వ వికాసం యొక్క ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు. లక్షణాలు, ప్రవర్తనలు, వైఖరులతో సహా వ్యక్తిత్వం ఏమిటో చర్చించారు. అతను విద్యార్థులు వారి వ్యక్తిత్వ లక్షణాలను గుర్తించడంలో సహాయం చేసారు. వారు వారి వృత్తి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తారో అని తెలియజేసారు. అతను వెర్బల్, నాన్-వెర్బల్ కమ్యూనికేషన్ గురించి మాట్లాడారు. సమర్థవంతంగా మాట్లాడటం, చురుకుగా వినడం, బాడీ లాంగ్వేజ్ యొక్క ప్రాముఖ్యత కోసం సాంకేతికతలు, సెషన్‌లో కవర్ చేయబడిన అంశాలు, లీడర్‌షిప్, టీమ్‌వర్క్, పర్సనల్ బ్రాండింగ్, గోల్ సెట్టింగ్ సెషన్ ఇంటరాక్టివ్, ఆచరణాత్మకమైనది అని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల నిర్దిష్ట అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడిందని, వారు మంచి నిపుణులు కావడానికి సహాయపడిందని అన్నారు. చైర్మన్ దాడి రత్నాకర్ తన ప్రసంగంలో తాజా చేరికలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే దృఢ సంకల్పం ఉందని తెలియజేసారు. వారు ఎంచుకున్న రంగాలలో అప్‌డేట్ కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంటరావు మాట్లాడుతూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు సంస్థ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. సెషన్ ఇంటరాక్టివ్, ఆచరణాత్మకమైనదని, ఇంజనీరింగ్ విద్యార్థుల నిర్దిష్ట అవసరాలు, ఆకాంక్షలను పరిష్కరించేలా రూపొందించబడిందని, వారు మంచి నిపుణులు కావడానికి సహాయపడిందని ఈ సందర్భంగా పలువురు వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ ఎ.కృష్ణనాగ్, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ హెచ్‌ఓడి డా.పి.పవిత, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ పల్లా వెంకట మురళి, ఇంజనీరింగ్ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదాతలకు అభినందన సత్కారం



**విజయనగరం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** స్థానిక గాయత్రి హాస్పిటల్ లో కంచర్ల వారి నగరపాలక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పొట్నా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారిచే స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్ టి.ఆనందబాబు పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఒక పాఠశాల ఉపాధ్యాయుడు సామాజిక బాధ్యతగా రక్తదానం యొక్క ఆవశ్యకత తెలుసుకొని వేసవికాలంలో సుమారు 320 యూనిట్లు పైగా రక్తదాతలును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు అందించి ప్రాణదాతగా నిలిచిన పొట్నా.శ్రీనివాసరావు ను టి.ఆనంద్ బాబు సన్మానించారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాయత్రి హాస్పిటల్ ఎండి డాక్టర్ జి.బి వెంకట్, రెడ్ క్రాస్ ప్రతినిధి ఎం. రాము పి.టి.సి ఆర్.ఐ డి శంకర్రావు నగరపాలక సంస్థ పాఠశాల ఉపాధ్యాయులు సవితాన సంతోష్ కుమార్, రెడ్ క్రాస్ వైద్య సిబ్బంది, రెడ్ క్రాస్ వాలంటీర్ ర్ పి.సుధాకర్ పాల్గొన్నారు అనంతరం 46మంది రక్తదానం చేశారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు



**నక్కపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు కందాల నాగరాజు నాన్నగారు, కందాల అమ్మోరియ్య 7వ వర్ధంతి సందర్భంగా చినతీనార్ల యం.పి.యు.పి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసారు. అమ్మోరియ్య ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం పాఠశాలకు నాలుగు కుర్చీలు అందజేసారు.విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకోవాలని,పాఠశాలకు మావంతు సహాయం ఎప్పుడు ఉంటుందనిప్రసన్న కుమార్, నాగరాజు మిత్రమండలి సభ్యులు భరోసా ఇచ్చారు. స్వతంత్ర్యం దినోత్సవం సందర్భంగా నిర్వహించే,ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని స్పష్టం చేసారు. ఉపాద్యాయులు, నాయకులు, విద్యార్థులతో సహపంక్తి భోజనాలు చేసారు. కార్యక్రమంలో నాయకులు కంబాల అమ్మోరయ్య, సిరిపల్లి సింహచలం, కందాల శివాజీ, గరికి నూకరాజు, పిక్కి రాము, గరికిన మసేనియ్య,సిరిపల్లి నూకరాజు పాల్గొన్నారు.

# మురిపాలలో సంపూర్ణ పోషకాలు

## సూపర్వైజర్ బంగారమ్మ



**పార్వతీపురం రూరల్, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** పుట్టిన శిశువుకి ఆ తల్లి మురి పాలు ఇవ్వడం మూలంగా సంపూర్ణ పోషకాలు లభిస్తాయి అని, శిశువు ఆరోగ్యం తో పాటు పెరుగుదల ఇవి ఎంతగానో దోహదపడతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ బంగారమ్మ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం పెదగొండపల్లి సెక్టార్ పరిధిలో గర్భిణీలు బాలింతలకు తల్లిపాలకు ఆవశ్యకతను వివరించారు. డబ్బా పాలు వద్దు ...తల్లిపాలు ముద్దు అని గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం అంగన్వాడీ కేంద్రం వద్ద మహిళలతో తల్లిపాలు యొక్క గొప్పతనం వాటిలో దాగి ఉన్న పోషక విలువలను తెలిపారు. పుట్టినప్పటినుంచి ప్రతి తల్లి క్రమం తప్పకుండా వారి వారి శిశువులకు మురిపాలు అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాలను సక్రమంగా బాలింతలు గర్భిణీలు తీసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు అంగన్వాడి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# భావితరాల జీవ అవసరం మొక్కలు

## మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట కళాశాల మైదానం ఆవరణలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా నరసన్నపేట వాకర్స్ క్లబ్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లీ శంకర్ మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు ఆవశ్యకత ఎంతైనా ఉందని, మానవ ప్రేరేపిత కాలుష్యం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని రానున్న రోజుల్లోఆక్సిజన్ కొరకు కూడా ఏర్పడే సమస్య ఏర్పడుతుందని, భవిష్యత్ తరాల అవసరాలకు ప్రకృతిని పరిరక్షించవలసిన అవసరం అందరిపైనా ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి తమ వంతు బాధ్యత నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొని సుమారు 50 వివిధ రకాల మొక్కలు కళాశాల మైదానంలో నాటే కార్యక్రమం చేపట్టారు.

# గోవింద స్వాముల హరినామ సంకీర్తన



**శ్రీకాకుళం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా దగ్గర ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోవింద స్వామి లు వచ శనివారం ఉదయం హరినామ సంకీర్తన వీధులలో భజన, శ్రీహరిణామ సంకీర్తన చేసుకుంటూ భక్తి పారవస్యంతో భక్తులను మేలుకొలుపుతో పాదయాత్ర చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కాలనీ పరిసర భక్తులందరూ కూడా పాల్గొన్నారు పాల్గొన్నారు. శ్రావణమాసం మొదటి విశిష్టమైన శనివారం గోవింద స్వాములు మరియు సంతోశి మాత జిల్లా పరిషత్ కాలనీ లోని గోవిందస్వాములు, భక్తులందరూ హరినామ సంకీర్తన పాల్గొన్నారు.. మధ్యాహ్నం ఆలయంలో అన్న ప్రసాదం వితరణ కూడా భక్తుల సహకారంతో జరిగింది.

# ఆశా వర్కర్ల సమస్యను పరిష్కరించాలి

## ఎమ్మెల్యేకు వినతి పత్రం



**పార్వతీపురం రూరల్, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్లకి కనీస వేతనం చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ను ఆశ వర్కర్ గా మార్పు చేయాలని, సంబంధం లేని పనులు చేయించి రాదని ప్రభుత్వ సెలవులు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఆశాలు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ఎమ్మెల్యే విజయ్ చంద్ర వినతిపత్రం ఇచ్చారు. ఆశా యూనియన్ నాయకులు ఎం శివాని మాట్లాడుతూ ఆశ నియమాకాలు ప్రభుత్వమే చేపట్టాలని ఇందులో రాజకీయ జోక్యం తొలగించాలని కోరారు. సిఐటియు జిల్లా కోశాధికారి జి వెంకటరమణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వి ఇందిర మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలను ప్రభుత్వము కార్మికులకు గుర్తించాలని ఇతర సౌకర్యాలను కలిగించాలని డిమాండ్ చేశారు. దీర్ఘదీర్ఘ కాలంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని ,సంబంధం లేని పనులు చేయించరాదని అన్నారు. 60 సంవత్సరాలు వయసు వచ్చేవరకు పని చేయించుకొని ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యము కలిగించకుండానే తొలగించుటము సరైన కాదు అన్నారు మరియు 62 సంవత్సరాలు రిటైర్మెంట్ జీవో వర్తింపు చేయాలి విధి నిర్వహణలో ప్రమాదవ సెలవులు మరియు అనారోగ్యంతో చాలామంది ఆశా వర్కర్లు అర్ధాంతంగా చనిపోతున్నారు ప్రభుత్వము ఆశా వర్కర్లకు పది లక్షలు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యము కల్పించాలని కోరుతున్నాము గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలగా మార్పు చేయాలని కోరుతున్నాము. ఆశా వర్కర్ ని రోజు విలేజ్ క్లీనింగ్ సచివాలయంలో విధుల్లో సెలవులు లేకపోవడంతో ఆశలు అనారోగ్యాల పాలవుతున్నారు.

గత ప్రభుత్వం ఇచ్చినటువంటి మినిట్స్ కాపీకి ఈ ప్రభుత్వం జీవోలు జారీ చేయాలని కోరారు.ప్రతి నెల వేతనాలు వచ్చే విధంగా మరియు గత 21 నెలలు 400 చెప్పిన బకాయి వెంటనే చెల్లించే విధంగా యూనిఫామ్ గుర్తింపు కార్డులు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కి ఇవ్వాలని యూనియన్ నాయకులు గౌరీ లక్ష్మి జ్యోతి కృష్ణవేణి పార్వతి టీ లక్ష్మి తదితరులు కోరారు.

# స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలి: సిఐటియు



**శ్రీకాకుళం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ఆగష్టు 5న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసనను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన సిఐటియు జిల్లా సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ, విఓఎలు (వెలుగు), ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు, స్కూల్ స్వీపర్లు తదితర కార్మికులను పాలకపార్టీ నేతలు రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని, కక్షలతో అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు. కొత్తవారిని నియమించి డబ్బులు దండుకోవాలన్నది కొందరు నాయకుల ప్రయత్నమని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు వుండవని, గత ప్రభుత్వంలా కక్ష సాధింపులు, దౌర్జన్యాలు ఉండవని అసెంబ్లీ సాక్షిగా కూడా తెలిపారని జిల్లా కలెక్టర్లతో సహా కార్మికులను తొలగించవద్దని కింది అధికారులకు ఆదేశాలు పంపుతున్నా క్రింది స్థాయిలో వేధింపులు చేస్తున్నారని తెలిపారు.

మా పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పటిదాక మీరు ఉద్యోగాలు చేశారు. ఇప్పుడు మా వాళ్ళు ఉద్యోగాలు చేస్తారు వంటి వాదనలు చేస్తున్న కొందరు నాయకులకు ఇవి నామినేట్ చేసే రాజకీయ పదవులు కాదని తెలిపారు. వీరికి సర్వీసు కండిషన్లు వున్నాయని, పని గంటలు, పని విధి విధానాలున్నాయని, నియామకపు పత్రాలున్నాయని తెలిపారు. పార్టీలకు అధికారం శాశ్వతం కాదని, కానీ ప్రజలకు వివిధ సేవలు అందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం శాశ్వతం అని ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజాపాలన అందించాలని తెలిపారు. అధికార పార్టీ నాయకులు చేసే వేధింపులు పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటంగా మారిందని అన్నారు. చిరుద్యోగులను బెదిరించడం, బలవంతాన రాజీనామాలు చేయించడం లాంటి సంఘటనలతో కొందరు కార్మికులు ఆత్మహత్యలకు సిద్ధం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అరకొర వేతనాలతో బతుకీడుస్తున్న చిరుద్యోగులకు ఈ మాత్రం ఉపాధి కూడా పోతే జీవించడమే కష్టమవుతుందని అన్నారు. రాజకీయ వేధింపులు ఆపకుంటే పోరాటాలు చేస్తామని తెలిపారు. తప్పుడు పనులు చేస్తే గత ప్రభుత్వానికి వేసిన శిక్ష ఈ ప్రభుత్వానికి కూడా ప్రజలు అదే శిక్ష వేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.ఆదినారాయణమూర్తి, కె.సూరయ్య, నగర్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిపోతుంది

## -యదేచ్చంగా ఇసుక దోపిడి అక్రమ రవాణా
## - చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు
## - సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జిల్లాలో రెండు నదీ తీర ప్రాంతాలలో అర్ధరాత్రి సమయంలో అనేక ప్రాంతాలలో ఇసుక అక్రమ దోపిడీ జరుగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. శ్రీకాకుళం క్రాంతి భవన్ లో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందల సంఖ్యలో లారీలుబూర్జ,నరసన్నపేట,ఆముదాలవలస, కొత్తూరు మండలాలలో ఇసుక అక్రమ రవాణా పెద్ద ఎత్తున మైన్స్,విజిలెన్స్ అధికారుల కనుసన్నలోనే అక్రమ రవాణా జరుగుతుందని, నదీ ప్రాంతాల పక్కన ట్రాక్టర్ల సాయంతో ఇసుకను ఒడ్డుకు తెచ్చి అక్కడ నుంచి జెసిబిల ద్వారా లారీలకు లోడ్ చేస్తూ ఇసుకను తరలిస్తున్నారని అన్నారు.

వెంటనే అక్రమ త్రవ్వకాలు అరికట్టి ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మొజ్జాడా యుగంధర్, కొన్న శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# అధికారులు అలసత్వం వీడనాడాలి

## మండల సమావేశంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**బలిజిపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మండల స్థాయి అధికారులు గతం మాదిరి అలసత్వం వీడి చేపట్టాల్సిన చర్యలు పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలందరికీ సమన్యాయం ప్రభుత్వం ఫలాలు అందేలా మారాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర హెచ్చరించారు.శనివారం ఉదయం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల ఎంపీపీ నాగమణి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం జరిగింది . సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో విషయంలో పార్టీలకు అతీతంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఇప్పటికీ గత పాలకుల మోస పద్ధతికి అలవాటు పడి బయటపడని అధికారులు ఉంటే తక్షణ మేలుకోవాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పంచాయతీరాజ్ శాఖల పనుల స్థితిగతులు వివరాలు పై అధికారులు పూర్తి సమాచారంతో రాకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహించారు. పాత పద్ధతి మానుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో పార్టీలు గతీతంగా పారదర్శకంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందాల అన్నదే మూల సిద్ధాంతమని అలా కాకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమావేశంలో ఉపాధ్యక్షులు వెలితి సాయిరాం, జడ్పిటిసి రవికుమార్ అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహణ భేష్..

## -అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం
## -కలెక్టర్ దిశా నిర్దేశంతో జిల్లాలో పక్కా అమలు



**పార్వతీపురం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నడిపించే నాథుడు యోధుడైతే పని సులువు అవుతుందని మరో మారు రుజువయింది. గత పక్షం రోజులుగా జిల్లాలో పారిశుద్ధ్య వారోత్సవాల కార్యక్రమం విజయవంతంగా ఆగస్టు రెండో తేదీతో ముగిసింది. అందుకు ప్రధానంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టిని సారించి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను సమన్వయం చేయడంతో పాటు అప్రమత్తం చేయడం మూలంగా కార్యక్రమం ఫలితాలను ఇచ్చిందని చెప్పవచ్చు. గత నెల 16వ తేదీ నుండి ఆగస్టు రెండో తేదీ వరకు జిల్లా యావత్తు పారిశుద్ధ్య పక్షోత్సవాలు కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. అందులో భాగంగా వైద్య ఆరోగ్యశాఖతోపాటు ఉపాధి హామీ అంగన్వాడి స్వయం సహాయక బృందాలు విద్యార్థులు తదితర అన్ని విభాగాలను సమన్వయం చేసి ముందుకు పోవడంతో కార్యక్రమం యొక్క అవసరం ప్రజల్లోకి బలంగా వెళ్లి విజయవంతం కావడమే కాకుండా అపరిశుధ్య వాతావరణం అదుపులోకి రావడం మూలంగా జిల్లాలో గత ఏడాదిలో నమోదైన ఈ నెల నాటి రోగుల సంఖ్య దాదాపు సగం మేర నమోదు కావడం వెనుక పారిశుద్ధ్య పరిరక్షణ పైనే మూల కారణంగా తెలుస్తుంది. అయితే జిల్లా కలెక్టర్ పక్షోత్సవాల వరకు మాత్రమే కాకుండా పారిశుధ్యం పై నిరంతర ప్రక్రియగా అధికారులు ప్రజలు అవగాహనతో ఉండి అప్రమత్తంగా ఉంటే సగం మేర రోగాలు సీజనల్ వ్యాధులు దరి చేరని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఫలితాలు వస్తాయని చెప్పడంతో అధికారుల్లో కూడా ఒకంత చలనం రావడం మూలంగా కార్యక్రమం పక్కా అమలకు ప్రధాన కారణం అయ్యింది. కార్యక్రమంలో భాగంగా డ్రైడేలను నిర్ణయించుకొని ఆయా రోజుల్లో బల్క్ శానిటేషన్ వర్కులు చేపట్టి క్షేత్రస్థాయి నుండి మున్సిపల్ వరకు అందిస్థాయిల అధికారులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని ప్రజలను భాగస్వామ్ చేస్తూ ముందుకు వెళ్లడంతో మంచి ఫలితాలు రాబట్టగలిగారు. ఇదే పరిస్థితి ఇక మీదట కూడా కొనసాగే విధంగా అధికారులు ముందుకు పోవాలని అందరూ ఆశిద్దాం.

# విద్యారంగ సమస్యపై మండల అధికారులకు యుటిఎఫ్ వినతి



**నరసన్నపేట/పోలాకి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పోలాకి మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారిలు ఎంఈఓ 1 శ్రీనివాస నాయక్ కు , ఎంఈఓ 2 లింగ రాజుకు, పోలాకి మండల ఎంపీడీవో , తహసీల్దార్ కు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకత్వం వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ మూర్తి ప్రభుత్వ పాఠశాలలకు జి ఓ నంబర్ 117 రద్దు చేయాలని ,రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానం అమలు చేయాలని, ఉపాధ్యాయులను బోధన ఇతర పనుల నుండి మినహాయించి పని భారం తగ్గించాలని, పాఠశాలలకు రావలసిన అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలని ,విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలని, హైస్కూల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని ,ప్రీ ప్రైమరీ తో పాటుగా ఒకటి నుండి ఐదు తరగతులను ఒకే పాఠశాలగా నడపాలని మరియు పలు ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు రాజేష్, ఉమా భాస్కర్,కోశాధికారి శ్యామల రావు మరియు మండల ముఖ్య కార్యవర్గ సభ్యులు , సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

## -భక్తి భావంతో మెలిగే వారికి క్రమశిక్షణ అలవడుతుంది -ఋషి మహోత్సవ యాగంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత, మనో ఉల్లాసం కలుగుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని న్యూకాలనీలోని సత్యసాయి మందిరంలో శనివారం నిర్వహించిన ఋషి మహోత్సవ యాగంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ దంపతులు తన ప్రోటోకాల్‌ను పక్కపెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తయన తనకున్న ఆధ్మాత్మిక అనుభవాల్ని భక్తులతో పంచుకుని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. భక్తి భావంతో మెలిగే సమాజం పట్ల ఎంతో బాధ్యతగా మెలుగుతారని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవాటు చేసుకుంటారని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రజలు తీవ్ర ఒత్తిడికి లోనై దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారని, ప్రతీ రోజూ భగవంతుడ్ని పూజించినట్టైతే మానసిక రుగ్మతలు నయమవుతాయని తెలిపారు. తనకు చిన్ననాటి నుంచే భగవంతుని పట్ల అపార నమ్మకం ఉందని, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో చేరిన తరువాత తనలో ఆధ్మాత్మిక భావన మరింత ఎక్కువైందని చెప్పారు. రవిశంకర్ గురూజీ పరిచయం తనను పూర్తిగా మార్చి వేసిందని తనను గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దిందన్నారు. సత్యసాయి భక్తులు చేపట్టే సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ప్రతీఒక్కరూ ఆధ్మాత్మిక భావనలు అలవర్చుకోవాలని కోరారు. యువతకు, మహిళలకు వారందించే శిక్షణల ద్వారా వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సత్యసాయి మందిరంలో నిర్వహిస్తున్న నిత్య అన్నపూర్ణ సేవని సందర్శించి కొనియాడారు. ప్రతీరోజూ వందలాది మందికి అన్నదానం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు, మందిర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు

## సిడిపిఓ విజయలక్ష్మి



**బొబ్బిలి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు శనివారం నిర్వహించడం జరిగిందని బొబ్బిలి సిడిపిఓ విజయలక్ష్మి తెలిపారు.ఈ మేరకు తల్లిపాలు వారోత్సవాలు సందర్బంగా బొబ్బిలి ప్రాజెక్ట్ లో గల మల్లమ్మ పేటలో సీడీపీఓ జె విజయలక్ష్మి, సూపర్ వైజర్ సి హెచ్ అరుణ కుమారి, చెరువు గట్టు విధి అంగన్వాడీ సెంటర్ సూపర్ వైజర్ ఎన్. కృష్ణవేణి, చింతాడ అంగన్వాడీ సెంటర్ లో సూపర్ వైజర్ వై. రాజు, నరసింహునిపేట అంగన్వాడీ సెంటర్ లో సూపర్ వైజర్ ఎన్. ప్రభావతి. గున్నతోటవలస అంగన్వాడీ సెంటర్ లో సూపర్ వైజర్ ఎం. శుభలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తల్లులు హాజరయ్యారు.ఈ మేరకు తల్లులకు ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పటం జరిగింది. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమం జరుపటం అయినది.

# బిడ్డకు సంజీవని తల్లిపాలు

## :సర్పంచ్ శంకర్



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పెద్దపేట వీధిలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజర్ పంచాయితీ సర్పంచ్ బురల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఔషధం ఉంటుందని, తల్లిపాలలో రోగనిరోధక శక్తి కలిగి బిడ్డ ఆరోగ్యవంతమైన పెరుగుదలకు తోడ్పడతాయని, బిడ్డకు మొదటి సంజీవని తల్లిపాలే అని అన్నారు. బాలింతలు అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారాన్ని తీసుకొని బిడ్డకు ఆరోగ్యవంతమైన పాలు అందిస్తే ఆరోగ్యం అంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి తల్లి భాగస్వామి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ముద్దాడ అప్పలనాయుడు ఆరోగ్య సిబ్బంది, ఐ సి డి ఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.

## తాగునీరు, పారిశుద్ధ్య విషయంలో

# అలసత్వం వహిస్తే చర్యలు

## డిపిఓ శ్రీధర్ రాజా వెల్లడి



**పూసపాటిరేగ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** శుద్ధ జలాలు, పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజా హెచ్చరించారు. పూసపాటిరేగ మండల పరిషత్ కార్యాలయాన్ని డిపిఓ శ్రీధర్ రాజా శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. మండల సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశంలో డిపిఓ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కాలానుగుణ వ్యాధులు రాకుండా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, శుద్ధ జలాల నిర్వహణపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి పథకాలలో క్లోరినేషన్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఫ్లోరినేషన్ నిర్వహించినది లేనిది చూసే బాధ్యత పంచాయతీ కార్యదర్శులు పైన ఉందన్నారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా లేకుంటే ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వర్షాకాలం కావడంతో కాలానుగుణ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందే జాగ్రత్తలు తీసుకుంటే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు మాత్రం పంపింగ్ జలాలు వదిలేటప్పుడు ప్రతిరోజు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగంలో ఇది ఒక బాధ్యతగా భావించాలని డిపిఓ పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం రక్షిత మంచినీటి పథకాలలో పరీక్షించే క్లోరోస్కోపిక్ నమూనా కిట్లను డిపిఓ శ్రీధర్ రాజా చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. అంతకుముందు పేరాపురం పంచాయతీలో పారిశుధ్య నిర్వహణలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, గ్రామీణ రక్షిత మంచినీటి పథకాల జేఈ ప్రవీణ్ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## జేసీఐ డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రచారం హర్షణీయం

### తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర



**అనకాపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జేసీఐ (జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్) సపోర్ట్ డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ఎవేర్నెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పట్టణంలో సంస్థ ప్రతినిధులు శనివారం తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్రని కలుసుకొని పోస్టర్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ ప్రపంచంలోని ఉన్న అన్ని వ్యసనాల్లో కల్లా డ్రగ్స్ చాలా ప్రమాదకరమని, దయచేసి యువత గంజాయి, డ్రగ్స్ కి దూరం గా ఉండాలని, గత ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ విచ్చల విడిగా సరఫరా జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత డ్రగ్స్ కంట్రోల్ చేయడంలో ఎప్పటికప్పుడు అధికారులతో రివ్యూ పెట్టి కంట్రోల్ చేస్తున్నారని, మీ సంస్థ ద్వారా ప్రజల్లో మంచి అవేర్నెస్ నిర్వహిస్తున్నందుకు ధన్యవాదములను తెలియజేశారు.

## ఆస్తి పన్నులు వసూలు చేయాలి

### : జోనల్ కమిషనర్



**గాజువాక, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలోనున్న ఆస్తి పన్నులను క్రమం తప్పకుండా వసూలు చేయాలని గాజువాక జోనల్ కమిషనర్ బి. సన్యాసి నాయుడు అన్నారు. శనివారం నాడు జోనల్ కార్యాలయంలో జీవీఎంసీ రెవెన్యూ అధికారి సిహెచ్ రామనారాయణ అధ్యక్షతన జరిగిన సచివాలయం అడ్మిన్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోనున్న ఇంటింటికి సర్వే చేసి ఆస్తి పన్నులు వసూలు చేసి జీవీఎంసీ ఆదాయం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రెడ్డి మోహన్, సుభాన్, శివ,, సచివాలయం అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదల

### -అడ్మిషన్స్‌కు ఆగస్టు 28 గడువు
### -జిల్లా విద్యా శాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ



**అనకాపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపితము ( ఏపీఓఎస్ఎస్) ద్వారా 2024 - 2025 విద్యా సంవత్సరమునకు సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ నిమిత్తం శనివారం మీటింగ్ నిర్వహించారని సదరు మీటింగ్ లో అనకాపల్లి జిల్లా పాఠశాల విద్యాశాకాదికారిణి, యం.వెంకట లక్ష్మమ్మ, ఉప విద్యాశాకాధికారి, ఎలమంచిలి పి. అప్పారావు, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్(ఏపీఓఎస్ఎస్) ఓ. కుమార్, ఏ1 కో-ఆర్డినేటర్స్ 30 మంది, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, మండల ఉప విద్యాశాకాదికార్లు (40మంది) పాల్గొన్నారు. పదవ తరగతిలో చేరుటకు, ఇంటర్మీడియట్ లో అడ్మిషన్స్ గాను ఆగష్టు 28 వరకు చివరి తేది అని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా అనకాపల్లి జిల్లా పాఠశాల విద్యాశాకాదికారిణి యం. వెంకట లక్ష్మమ్మ తెలియజేసారు.

## పార్టీ పరమైన ఎన్నికలు కానప్పటికీ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలపై కూటమి గురి

**రావికమతం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఈనెల 8న నిర్వహించనున్న పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు సంబంధించి మండలంలో కూటమి పార్టీ ల అధ్యక్షులు కసరత్తు ప్రారంభించారు. పార్టీ పరమైన గుర్తుతో జరిగే ఎన్నికలు కానప్పటికీ అధికారం లో కి వచ్చాక మొట్టమొదటిగా గ్రామ స్థాయి పాఠశాలలో జరిగే ఎన్నికలు అయినందున కూటమి పార్టీకి చెందిన టిడిపి రాజానకొండ నాయుడు, బిజెపి అధ్యక్షుడు గుటాల చిన్న జనసేన అధ్యక్షుడు మైచర్ల నాయుడులు ఇప్పటికే ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరుగుతున్న 71 పాఠశాల ఓటర్లు తో చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. ఎట్టి పరిస్థితిలో నైనా అత్యధిక పాఠశాల కమిటీ చైర్మన్‌లు కూటమి పార్టీకి చెందిన వారై ఉండాలని కసితో పనిచేయాలని నిర్ణయించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాదిరి పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు లో క్లీన్ స్విప్ చేయాలని దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తున్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార వినియోగంపై అవగాహన ఉండాలి



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కూడా పౌష్టిక ఆహార పదార్థాల, ప్రయోగంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్ అన్నారు. తల్లిపాలు వారోత్సవాలులో భాగంగా పెద్దపేట అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పౌష్టికఆహార పదార్థాలు స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ శిశు మరణాలు రేటు తగ్గించడానికి పౌష్టిక ఆహార పదార్థాలే ముఖ్య కారణం అని వాటిని సక్రమంగా గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని అన్నారు. పౌష్టిక ఆహార పదార్థాలతో తయారుచేసిన వివిధ రకాలైన వంటకాలను పరిశీలించారు . గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీలకు తన చేతుల మీదుగా పౌష్టిక ఆహార పదార్థాలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని సర్పంచ్ శంకర్ అన్నారు. పెద్ద పేట, బండి వీధి,కరివరపుపేట, తిరుమల వీధి,ముద్దాడ వీధి, జగన్నాథపురం, కేంద్రాలకు సంబంధించిన ఆరు కేంద్రాలు కార్యకర్తలు పెద్ద పేట కేంద్రంలో పౌష్టిక ఆహార పదార్థాలు స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ముద్దాడ అప్పలనాయుడు, ఐసిఐడిఎస్ అసిస్టెంట్ సూపర్వైజర్ ఎనుకోటి తులసి. పెద్ద పేట అంగనవాడి కార్యకర్త గొల్లంగి పుణ్యావతి, ముద్దాడ వీధిఅంగన్వాడి కార్యకర్త ఆర్.సంధ్య, జగన్నాథపురంఅంగన్వాడి కార్యకర్త శోభారాణి, బండివీధి అంగన్వాడి కార్యకర్త బంటుపల్లి. త్రిపుర సుందర బాలమణి, కలివరపు పేట అంగన్వాడీ కార్యకర్త ముచ్చ సంధ్యారాణి. తిరుమల వీధి అంగన్వాడి కార్యకర్త డోల మహాలక్ష్మి గర్భిణీ స్త్రీలు బాలింతలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిపాల్గొన్నారు.

## మత్స్యకారుల బాలికల విద్యాలయాన్ని భీమిలికి రప్పించాలి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి



**భీమునిపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల బాలికల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో భీమిలి మండలం అన్నవరంలో ఏర్పాటు చేయాలని తలపెట్టిన మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ ఫిషర్మెన్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ ను భీమిలిలో కాకుండా అనకాపల్లి జిల్లా సబ్బవరంలో నడుపుతున్నారని వెంటనే భీమిలికి రప్పించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి, స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. ప్రస్తుత పరిస్తుతుల్లో విద్యా రంగంలో మత్స్యకారుల మహిళలు వెనుకబడి ఉన్నారని, వారికి కావలన విద్యావసతులు కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ ఫిషర్మెన్ గర్ల్స్ రెసిడెన్సియల్ స్కూల్స్ ను దేశమంతా ఏర్పాటు చేశారని అన్నారు. ఆవిధంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం కోస్తాతీరప్రాంతం అన్నవరంలో ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు తయారయ్యాయని అన్నారు. అన్నవరంలో ఏర్పాటు చేయవలసిన పాఠశాలను అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం, అమృతపురం పంచాయతీలో ఏర్పాటు చేశారని అన్నారు. దీనికి కారణాలు ఏమిటనేది అర్థం కాలేదని చెప్పారు. మత్స్యకారులు అధికంగా ఉండే తీరప్రాంతం కాకుండా ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఏర్పాటు చేయడం వలన ప్రభుత్వం ఏ లక్ష్యంతో అయితే ఈ పాఠశాలను ఏర్పాటు చేశారో ఆయొక్క లక్ష్యం నెరవేరడం సాధ్యం కాదని అన్నారు. అదేవిదంగా ప్రస్తుతం నడుస్తున్న పాఠశాలలకు వసతులు కూడా అరకొరగా ఉన్నాయని అన్నారు. ప్రైవేటు భవనంలో పాఠశాలను నడుపుతున్నారని, ప్రహరీ గోడ లేకపోవడంతో అమ్మాయిలకు రక్షణ లేదని అన్నారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. గదులు కూడా విద్యార్థులకు సరిపడినట్లుగా లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతేకాకుండా బాత్ రూమ్స్ లేక అమ్మాయిలు బయట స్నానం చేయవలసిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. గత వైసిపీ ప్రభుత్వం ఈ పాఠశాలలపై పర్యవేక్షణ చేయకపోవడం వలన ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. దయచేసి స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ చూపించి పూర్తిస్థాయి వసతులతో ఈ పాఠశాలలను భీమిలికి రప్పించే ప్రయత్నం చేయాలని గంటా నూకరాజు కోరారు.

## సీఎంకు వినతి పత్రం అందించిన ఏపీ మీసేవ నిర్వాహకులు



**గాజువాక, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సహకారంతో ఏపీ మీసేవ నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు.గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వలన మీసేవ నిర్వాహకులు ప్రజలు ఎంతగానో నష్టపోయారని, ఎ పత్రం కావాలన్న మీసేవ కి వెళ్తే సులువుగా పని అయ్యేదని గత ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయం వ్యవస్థ వలన మీసేవ నిర్వాహకులను రోడ్డుపాలు చేశారన్నారని మరల మీసేవ ద్వారా ప్రజలకి సేవలు అందించే విధంగా చేయాలని చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మీసేవ సమస్య నాకు తెలియంది కాదని , తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఏపీ మీసేవ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఉత్తరాంధ్ర రామ్ ఇన్ఫో ప్రెసిడెంట్ గంగాభవాని , సెక్రెటరీ చదరం తులసి రామ్, విజయ, హరి, విజయలత, మోహన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఎస్పీని కలసిన అడహక్ కమిటీ సభ్యులు

### -పోలీస్ సిబ్బంది సంక్షేమమే మొదటి ప్రాధాన్యం
### -జిల్లా ఎస్పీ దీపిక పాటిల్



**అనకాపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, సెక్రటరీ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి నేతృత్వంలో సంఘం సభ్యులు శనివారం సమావేశమై పోలీస్ సిబ్బంది సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో విధినిర్వహణలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా సహాయ పడాలని, అదేవిధంగా పోలీస్ పిల్లలకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ ఇవ్వాలని తీర్మానించుకుని, జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనకాపల్లి జిల్లా పోలీస్ సిబ్బందికి చేయబోయే కార్యక్రమాల గురించి ఎస్పీకి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం ఎప్పుడు మొదటి ప్రాధాన్యంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయం అని జిల్లా పోలీసు అధికారుల సంఘానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం ట్రెజరర్ హెచ్.సి లలిత, రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యుడు ఏఎస్పై గిరి, సంఘం సభ్యులు ఏఎస్పై మోహన్, ఏఎస్పై మొహిద్దిన్, ఏఎస్పై రమణ, హెచ్.సి మల్లీశ్వరి, హెచ్.సి సత్యనారాయణ, హెచ్.సి అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై జారిపడిన వ్యక్తి బ్రెయిన్ డెడ్

### అవయవ దానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు

**పరవాడ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** రెండు రోజుల క్రితం మండలంలో గల నాయుడు పాలెం శివారు , రాజన్నపాలెం గ్రామం లో మండల మహేష్ (32) అనే యువకుడు ప్రమాదశవత్తు చెట్టు మీద నుండి జారీ పడిపోవడం తో కుటుంబ సభ్యులు షీలా నగర్ ఐకాన్ ఆసుపత్రి లో చేర్పించగా అక్కడి డాక్టర్లు మహేష్ బ్రెయిన్ డెడ్ అయ్యిందని తెలపడంతో వారి కుటుంభ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు డాక్టర్స్ సలహాతో తన అవయవ దానం చెయ్యడానికి సహకరించారు.

రేపు ఉదయం అవయవ దానం చేసి తను ఈ లోకం విడిచి చాలా కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాడు . మహేష్ మన మధ్య లేకపోయిన తను చేస్తున్న ఈ మహత్కార్యం ద్వారా కొన్ని కుటుంబాల్లో జీవితాల్లో వెలుగు నింపుతూ జీవిస్తూ ఉంటాడు .రేపు ఉదయం అవయవ దానం చేసి మధ్యాహ్నం 12 గం లకు మహేష్ అంత్యక్రియలు రాజన్నపాలెం గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ బాల సూర్యారావు తెలిపారు.

## సక్రమంగా వైద్య సేవలు అందకపోతే చర్యలు తప్పవు

### జిల్లా డిఎం అండ్ హెచ్ఓ బాలాజీ



**ఎలమంచిలి ప్రతినిధి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయకపోతే కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా డిఎం అండ్ హెచ్ఓ బాలాజీ హెచ్చరించారు. శనివారం ఆయన రాంబిల్లి మండలం దిమిలి పీహెచ్సీను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. వైద్యులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ బాల శ్రావణి పనితీరుపై పలువురు ఫిర్యాదు చేశారు. స్టాఫ్ నర్స్ ధనలక్ష్మిని ఎంపిహెచ్ఓ ఎస్ఎస్విఎన్ రాజు శుక్రవారం రాత్రి ఫోన్ చేసి డాక్టర్ వెంకటేష్ ను బ్లాక్ మెయిల్ చేయడం ఎందుకని, ఫోన్ చేయడం వివాదాస్పదంగా మారింది. రాత్రి 9 గంటల సమయంలో తన భార్య ధనలక్ష్మికి రాజు ఎందుకు ఫోన్ చేశారని పైగా బ్లాక్మెయిలింగ్ పదాన్ని ఎందుకు వినియోగించారో తేల్చాలని ధనలక్ష్మి భర్త డిఎం అండ్ హెచ్ఓ ను కోరారు. 9 నెలల కాలం నుంచి ఇక్కడ పిహెచ్సిలో పనిచేస్తున్న ఉద్యోగుల హాజరు వివరాలు వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేస్తున్నాయని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని దిమిలి గ్రామానికి చెందిన డబ్బేరు రాము, లక్ష్మణ్ డిమాండ్ చేశారు. వారం రోజుల క్రితం అర్ధరాత్రి వేళలో మామిడివాడ పంచాయతీ శివారు కలవలపల్లికి చెందిన గర్భిణి కాన్పు కోసం రాగా పరిస్థితి విషమించింది. అక్కడే వైద్యురాలు బాలా శ్రావణి ఉన్నప్పటికీ కాన్పు జరిగే గది వైపు కన్నెత్తి చూడలేదని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ విషయం నిజమేనా అంటూ డిఎంహెచ్వో బాలాజీ స్టాఫ్ నర్స్ ధనలక్ష్మి ప్రశ్నించగా ఆమె సైతం కరెక్టేనంటూ సమాధానం ఇచ్చారు. దీంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరని, ఇతర అధికారులకు మంచిది కాదని డిఎంహెచ్ఓ హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యవహారంపై ప్రత్యేక విచారణ బృందంతో విచారణ చేయడం జరుగుతుందన్నారు. దీని నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ముగిసిన స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమం

### -ప్రతి స్కూల్లోను స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉండాలి
### -జిల్లా విద్యా శాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ



**అనకాపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా బేసిక్ శిక్షణా తరగతులను పెద్ద హైస్కూల్ ప్రాంగణంలో జూలై 28 నుంచి ఆగస్టు 3 వ తేదీ వరకు వారం రోజులపాటు ఇవ్వడం జరిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ అన్నారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడుతూ ఈ శిక్షణలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న 120 మంది శిక్షణ తీసుకున్నారని అన్నారు. అనకాపల్లి జిల్లాలోని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు వెంకట లక్ష్మమ్మ ప్రోద్భలంతో, రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి చంద్రిక, రాష్ట్ర విద్యశాఖ కమీషనర్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ లో ఉన్నా ప్రతి స్కూల్లోను స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉండాలని తద్వారా విద్యార్థులకు నీట్, మెడికల్, ఎం సెట్ ఉద్యోగాల నందు రిజర్వేషన్స్ కలుగుతాయని అన్నారు. పాఠశాలల్లో శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు 32 మంది విద్యార్థులను ఒక ట్రూప్, కంపనీలో జాయిన్ చేసుకొని ప్రవేశ, ప్రథమ, ద్వితీయ, తృతీయ, రాజ్య పురస్కార్, రాష్ట్రపతి చేయడం వలన చాల ఉపయోగం ఉందని జిల్లా సెక్రటరీ కొణతాల రత్నకుమారి తెలిపారు. డిఈఓ వెంకట లక్ష్మీమ్మ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ తర్ఫీదు కోసం 120 స్కూల్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని, రాష్ట్రంలో మన కొత్త జిల్లా అయిన అనకాపల్లి మొదటి స్థానంలో ఉంది అని మిగతా స్కూల్స్ కూడా స్కౌట్స్ అండ్ గైడ్స్ స్థాపించాలని చెప్పారు. ఈ శిక్షణ తరగతుకు ముఖ్య అతిధిగా రాష్ట్ర స్కౌట్స్ సెక్రటరీ చంద్రికా వచ్చి శిక్షణ తీసుకొంటున్న ఉపాధ్యాయులను ఉద్దేశించే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సిబ్బంది డీ. వేణుగోపాల్, షరీఫ్, లియో ఆంథోని, నాగరాజు, సోమునాయుడు, ఎస్ వి రమణ, అనకాపల్లి జాయింట్ సెక్రటరీ ఏ రమణ మూర్తి, మధు, హరీష్, సావిత్రి, వై సోనీ, పద్మావతి, కరి మున్నీష భాను బేగమ్, ఎంజీవీ గౌరీ, సంధ్య రాణి, గైడ్స్ దేశాయ్ తరితరులు పాల్గొని 120 మంది ఉపాధ్యాయులకు 7 రోజుల పాటు శిక్షణను ఇచ్చారు.



## నియోజకవర్గంలో 10 వేలకు చేరిన క్రియాశీలక సభ్యత్వాలు

### చోడవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పివిఎస్ఎన్ రాజు



**రావికమతం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వాలు 10వేలుకు చేరుకున్నాయని నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పి వి ఎస్ ఎన్ రాజు తెలిపారు. శనివారం ఆయన నేటి దినపత్రిక సూర్య విలేఖరితో మాట్లాడుతూ తమ పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు సోమవారంతో ముగుస్తుందన్నారు. నాలుగు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు కార్యకర్తలను క్రియాశీలక సభ్యత్వ నమోదుకై ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఈ కారణంగా సభ్యత్వాలు పదివేలకు చేరుకున్నాయని వివరించారు. గత ఏడాది 7వేల క్రియాశీలక సభ్యత్వం మాత్రమే నియోజకవర్గం లో నమోదు చేయగలిగేమన్నారు.. పార్టీపై అభిమానం ఉన్న కార్యకర్తల ఎక్కువగా ఉన్నప్పటికీ చోడవరం నియోజకవర్గం లో అత్యధిక ప్రజలు పేద వర్గానికి చెందినవారు అయినందున 5వందల రూపాయలుతో సభ్యత్వం తీసుకోవడంలో వెనుకబడి వున్నరని ఆయన తెలిపారు.

## అనుమతులు లేని గ్రావెల్ తరలిస్తున్న లారీ పట్టివేత



**అనకాపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మైన్స్ ఏడీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు సబ్బవరం మండలం గంగవరం గ్రామం నుంచి అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న లారీను శనివారం అదుపులోకి తీసుకున్నామని మైన్స్ సిబ్బంది తెలిపారు. అనంతరం కూర్మన్నపాలెం బస్ డిపో వద్ద పెట్టీ సీజ్ చేశామని తదుపరి మైన్స్ ఏడీ సుబ్బారాయుడు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే అనుమతులు లేకుండా గ్రావెల్, మెటల్ తరలించడం చట్టపరంగా నేరమని క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెనుకాడబోమని ఈ సందర్భంగా అక్రమ వ్యాపారస్థులను ఆమె హెచ్చరించారు.

## పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అను నిత్యం దృష్టి సారించాలి



**పద్మనాభం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అనునిత్యం దృష్టి సారించాలని క్రైమ్ డి.సి.పి. వెంకటరత్నం అన్నారు. మద్దిగ్రామంలో ఉన్న కళ్యాణ మండపంలో తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మట్లాడారు. పిల్లలు మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైన ఉందని ఆమె అన్నారు. పిల్లలను పట్టించుకోకపోతే వారి భవిష్యత్తు అంధకారమవుతుందని అన్నారు. అలాగే పల్లె ప్రజలను మోసంచేయడానికి అనేక రకాలగా మోసగాళ్లు వస్తున్నారని అన్నారు. వీరిని గుర్తించి పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.లు రాంబాబు, శ్రీధర్, ఎస్.ఐ.సురేష, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలని సీఎంకు వినతి



**గాజువాక, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పోరాట కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. శనివారం నాడు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సహకారంతో మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలంటూ పోరాట కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ, సిహెచ్ నరసింగరావు, దొమ్మేటి అప్పారావు, వరసాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ బొండా జగన్ తదితరులు ఉన్నారు.

## నేడు ఉచిత రక్తదాన శిబిరం

### రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

**ఆరిలోవ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు హనుమంతు వాక, సంజీవిని మెడికల్ వద్ద స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని మన నేస్తం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మన నేస్తం అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు లక్కోజి చిరంజీవి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల గా అసోసియేషన్ సభ్యుల నేతృత్వంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి స్తున్నామని అన్నారు. రక్తదానం చేయాలనుకునేవారు ఆదివారం ఉదయం 7 నుంచి 12 వరకు శిబిరం వద్ద సంప్రదించవచ్చని ఫోన్ నెంబర్ 9290337666, 6281392909 తెలిపారు.

## గౌరీ పంచాయతన దేవాలయంలో హరికథలు



**అనకాపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో ఈనెల 5 తారీకు నుండి వచ్చే నెల 3 తారీకు వరకు శ్రావణమాసం సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం 6:00 నుండి 8:30 వరకు ఆలయ మండపంలో హరికథా కాలక్షేపం జరుగుతుందని ఆలయ పాలకవర్గ సభ్యులు శనివారం తెలియజేశారు. తిరుపతి వాస్తవ్యురాలు, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ కళాకారుని, గాన కోకిల హరికథ సామ్రాజ్ రాణి సువర్ణ, హస్తాకంకణా ఘన సన్మాన గ్రహీత డాక్టర్ వనారస విజయ కుమారి, భాగవతారిణిలచే శ్రీ మత్ మహాభారతం అను హరికథ యజ్ఞం జరుగుతుందని తెలియజేశారు. శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామసత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, మళ్ల సూర్య ప్రకాష్ రావు తదితర పాలకవర్గ సభ్యులు ప్రకటన విడుదల చేసిన వారిలో ఉన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి



డుంబ్రిగుడ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్ బి పోతురాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు జలుబు,దగ్గు,జ్వరం వంటి వ్యాధులు సోకడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై చూసుకునేందుకు హెల్త్ వాలంటీర్లను నియమించి ఉండడంతో విద్యార్థులకు ఎటువంటి వ్యాధులు వచ్చిన వెంటనే హాస్పిటల్ కు తరలించి వైద్య సేవలు సకాలంలో అందించే వారని చెప్పారు. సుమారు గత ఐదేళ్ల నుంచి వారిని విధుల నుంచి తొలగించడంతో సకాలంలో వైద్య సేవలు అందక పలువురు విద్యార్థులు మృతి చెందుతున్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గతంలో మాదిరిగా ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వాలంటీర్లను నియమించాలని ఆయన కోరారు.

## పరామర్శ కార్యక్రమాల్లో మాజీ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు



పలాస, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో ఇటీవలే అనివార్య కారణాలు వలన స్వర్గస్తులైన పలాస మున్సిపాలిటీ పెంటిభద్ర గ్రామస్తులు కీ.శే. సవర ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే పలాస మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొర్రె వేణు మాతృమూర్తి కీ.శే.గొర్లె పద్మావతి గారు ఇటీవల అనారోగ్యం కారణంగా స్వర్గస్తులు కావడంతో పార్టీ నాయకులతో కలిసి వారి కుటుంబానికి భగవంతుడు కొండంత ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్ధిస్తూ తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే మందస మండలం, మందస పంచాయతీ సర్పంచ్ గమ మాతృమూర్తి కీ.శే. చెరుకుపల్లి పోలమ్మ అకాలమరణం చెందడంతో ఈరోజు పార్టీ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి భగవంతుడు కొండంత ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్ధిస్తూ తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యెజ్డీ అడ్వెంచర్ విడుదల

### - జావా మోటార్ సైకిల్స్

విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: యెజ్డీ అడ్వెంచర్‌ను విడుదల చేసినట్లు జావా యెజ్డీ మోటార్‌సైకిల్స్ వెల్లడించింది. మరింత సాహసోపేతమైన ప్రయోజనాల కోసం అభివృద్ధి చేసి తీర్చిదిద్దిన కొత్త యెజ్డీ అడ్వెంచర్ ధరలు రూ.2,09,900 (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ) నుండి ప్రారంభమవుతాయి. యెజ్డీ అడ్వెంచర్ మూడు కీలకమైన అంశాలతో కూడిన ఖచ్చితమైన మార్పును సూచి స్తుంది: పూర్తిగా లోడ్ చేయబడిన ఫీచర్స్ , అసాధారణమైన డిజైన్ మరియు సాట లేని పనితీరు , ఫీచర్లు మరియు విలువల సమ్మేళనాన్ని కోరుకునే రైడర్‌లకు ఈ ట్రిఫెక్టా ఖచ్చితమైన ఎంపికగా నిలుస్తుంది. మోటార్‌సైకిల్ గురించి జావా యెజ్డీ మోటార్‌సైకిల్స్ యొక్క సీఈఓ, ఆశిష్ సింగ్ జోషి మాట్లాడుతూ, "యెజ్డీ అడ్వెం చర్ ఎల్లప్పుడూ సంపూర్ణ సమతుల్యతను కలిగి ఉంటుంది, ఎలాంటి భూభాగాన్ని అయినా జయించటానికి పుట్టింది. ఇప్పుడు, మేము ఆ సమతుల్యతను పునర్నిర్వ చించాము. మేము కొత్త ఆల్ఫా2 లిక్విడ్-కూల్డ్ ఇంజన్ ను అమర్చి , 6 స్పీ గేర్ బాక్స్‌ను ఉంచుతూనే, స్విచ్ చేయగల ఏబీఎస్ మోడ్ వంటి కీలకమైన ఫీచర్‌లను జోడించాము. కానీ ఇక్కడ పూర్తిగా మార్పు తీసుకురావాలనుకుంటున్నాము : మేము బోల్డ్ డిజైన్, అధునాతన ఫీచర్‌లు మరియు సాటిలేని పనితీరును సృష్టిం చాము. మేము ఇప్పుడు ధరతో కూడా ఈ విభాగం లో వైవిధ్యత సృష్టించా లనుకు న్నాము. కాబట్టి ఇప్పుడు, ఇది కేవలం అప్‌గ్రేడ్ కాదు - ఇది ఒక విభాగపు విప్ల వం. కొత్త యెజ్డీ అడ్వెంచర్ సీరియస్ అడ్వెంచర్ రైడర్‌లకు అత్యుత్తమ ఎంఎ కగా ఆధిపత్యం చెలాయిస్తుందని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను. ఇది కేవలం మోటార్ సైకిల్ కాదుబీ ఇది దాని శ్రేణిలో కొత్త బెంచ్‌మార్క్" అని అన్నారు.

## ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: ఇండియన్ బ్యాంక్ 118వ సంస్థాపక దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని శనివారం రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో స్థానిక ఇండియన్ బ్యాంక్ వారి జోనల్ కార్యాలయం, ద్వారకానగర్, విశాఖపట్నం వద్ద రక్త దాన శిబిరం (క్యాంప్ ) నిర్వహించారు. ఈ రక్త దాన శిబిరాన్ని అవధేష్ కుమార్ పుర్వే, జోనల్ మేనేజర్ ప్రారంభించారు. స్థానిక ఇండియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు, సిబ్బంది, ఈ కార్యక్రమానికి హాజరై స్వచ్చందంగా రక్త దానం చేసారు. ఈ సందర్భంగా అవధేష్ కుమార్ పుర్వే, జోనల్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్, జోనల్ ఆఫీసు నిర్వహించిన మొక్కలు నాటటం (ప్లాంటేషన్), సీస్సార్ కార్యక్రమాలు, ఇతర కార్యకలాపాలు గురించి తెలియచేసారు. సామాజిక ప్రయోజానాలు నిర్వహణ కోసం ఇండియన్ బ్యాంక్ ఎల్లప్పుడు ముందు నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బ్యాంక్ సంస్థాపక దినోత్సవం సందర్భంగా బ్యాంక్ సిబ్బందికి, వారి పిల్లల కోసం వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాలు నిర్వహించడంలో సిబ్బంది చూపిన చొరవను అందించిన ప్రోత్సాహాన్ని ఆయన ప్రశంసించారు.

## నగదును మెక్కేసిన ఎలుక

### లబోదిబో మంటున్నా రైతు



జి.మాడుగుల, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: మండలంలో ఒక రైతు సంవత్సరం పండించిన పంట ను అమ్ముకొని దానితో వచ్చిన డబ్బులను ఇంట్లోని బీరువా లో దాచుకున్నాడు. అయితే ఈ డబ్బులను అదే బీరువాలో కాపురం పెట్టిన ఒక మూచికం తన వాటాన్ని చాటింది. దీంతో రైతు కష్టం కాస్తా ఆవిరై పోయింది. సుమారు పది వేల రూపాయలు ఆ ఎలుక చిత్తు చిత్తుగా కొరికేసిన ఘటన మండలంలో ని ఎగా రాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బోయితిలి పంచాయతీ ఎగా రాపల్లో గ్రామానికీ చెందిన బుటారి రామారావు అనే గిరిజనుడు గత నెలలో పసుపు అమ్మగా వచ్చినా సొమ్మును బీరువాలో దాచి పెట్టారు. శనివారం తనకు డబ్బు అవసరం అయి ఉండి బీరువాలో ఉన్న డబ్బులను తీసి చూడగా అందులో సుమారు పది వేలు రూపాయలను ఎలుకలు కత్తరించి వేసింది. ఆపత్కాలంలో ఉపయోగ పడుతుందని బీరువాలో ఉంచిన సొమ్మును ఎలుకలు భుజించడం తో దిక్కు తోచని పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం సకాలంలో ఆదుకొని నాకు న్యాయం చేయాలని రామారావు కోరుతున్నారు.

## ఎలక్ట్రోలైట్స్ డ్రింక్ 'అడ్వాన్జ్ కేర్' ప్రారంభం

### హైడ్రేషన్, శక్తి, రోగ నిరోధక శక్తే లక్ష్యం

విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: హైడ్రేషన్, శక్తి, రోగ నిరోధక శక్తే లక్ష్యంగా ఓఆర్ఎస్ఎల్ ఆధ్వర్యంలో సరికొత్త ఎలక్ట్రోలైట్స్ డ్రింక్ 'అడ్వాన్జ్ కేర్' ప్రారంభమైంది. ఇది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వనుంది. హైడ్రేషన్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది. సరైన మొత్తంలో చక్కెర, ఎలక్ట్రోలైట్స్, జింక్, సెలీనియం వంటి రోగనిరోధక పోషకాల ప్రత్యేకమైన మిశ్రమంతో రూపొందించబడింది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తులను రికవరీకి చేస్తుంది. ఓఆర్ఎస్ఎల్ ఇమ్యూనిటీం అనేది బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న అన్ని వయసుల వారికి అనుకూలంగా ఉంటుంది. ఈ సందర్భంగా మెడికల్ సేఫ్టీ సైన్సెస్ హెడ్ - ఇండియా డాక్టర్ ప్రీతి ఠాకోర్ మాట్లాడుతూ ఈ డ్రింక్ డీహైడ్రేషన్ నుంచి త్వరగా కోలుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. సైన్స్ మద్దతుతో అత్యుత్తమ రుచితో పాటు కీలక పోషకాలతో రూపొందించారని తెలిపారు. ప్రతి ఉత్పత్తి వేగవంతమైన రికవరీకి తోడ్పడేందుకు వివిధ రకాల హైడ్రేషన్ అవసరాలు తీర్చనుందన్నారు. ఓఆర్ఎస్ఎల్ ఇమ్యూనిటీం ఎలక్ట్రోలైట్స్, ఇమ్యునోన్యూట్రియెంట్‌లతో సరైన హైడ్రేషన్ అందిస్తుందని తెలిపారు. రోగనిరోధక వ్యవస్థకు మద్దతుగా ఉంటాయన్నారు. సూక్ష్మజీవులు, వ్యాధులకు వ్యతిరేకంగా మన శరీరంలో మొదటి రక్షణ శ్రేణి ఇదన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఇంటెస్టినల్, జనరల్ సర్జన్ కేర్ హాస్పిటల్ - ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డాక్టర్ బీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శరీరంలో ఎలక్ట్రోలైట్‌లతో పాటు ద్రవాల లోపం ఉన్నప్పుడు డీహైడ్రేషన్ ఏర్పడే పరిస్థితి ఉంటుందన్నారు. హైడ్రేషన్ కోసం సాధారణంగా నీరు ఇస్తారన్నారు. శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి నీరు మాత్రమే సరిపోదన్నారు. అనారోగ్యం సమయంలో శక్తి సరిపోదని, దీంతో శక్తి అవసరం అవుతుందన్నారు. ద్రవాలు, ఎలెక్ట్రోలైట్స్, ఎనర్జీ (ఎఫ్ఈఈ) రీప్లెనిష్మెంట్ నాన్-డైరియాల్ అనారోగ్యాలలో లోపాలను పరిష్కరించడానికి అవసరమన్నారు. భారతీయులు తక్కువ రోగ నిరోధక ప్రతిస్పందనను కలిగి ఉన్నారన్నారు. డీహైడ్రేషన్తో బాధపడుతున్న రోగులు రోగ నిరోధక శక్తిని పెంచవచ్చన్నారు. మధుమేహం, రక్తపోటు మొదలైన కొన్ని వ్యాధులు ఒత్తిడి, ఆందోళన, నిద్ర లేకపోవడం మొదలైన జీవనశైలి సమస్యలు రోగనిరోధక వ్యవస్థను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయన్నారు. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో, ఇన్ఫెక్షన్ల సమయంలో డీహైడ్రేషన్ నుంచి వేగంగా కోలుకోవడంలో రోగనిరోధక పోషకాలతో పాటు ఎలక్ట్రోలైట్‌లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. డ్వాన్జ్ కేర్ పోర్ట్‌ఫోలియోలో ఓఆర్ఎస్ఎల్ ప్లస్ యాక్టివ్ ం, ఓఆర్ఎస్ఎల్ రీహైడ్రేట్ ం కూడా ఉన్నాయి. ఓఆర్ఎస్ఎల్ ప్లస్ యాక్టివ్ ం అనేది ఎలక్ట్రోలైట్‌లు, కార్బోహైడ్రేట్‌లు, టౌరిన్‌తో హైడ్రేషన్, ఎనర్జీ, కండరాల మద్దతు కోసం రూపొందించబడింది. ప్రత్యేకించి అతిసారం లేని డీహైడ్రేషన్ నుంచి కోలుకునే వారికి ఈ పానీయం 2ఎక్స్ శక్తిని (104 కేసీఏఎల్) అందజేస్తూ హైడ్రేటెడ్, శక్తివంతంగా అనుభూతి చెందడానికి సహాయపడుతుంది. విటమిన్ సీ, టౌరిన్‌తో పాటు సోడియం, పొటాషియం,

క్లోరైడ్, కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. జ్వరం, అలసట వంటి అనారోగ్యాల నుంచి ప్రేరేపిత విరేచనాలు కాని డీహైడ్రేషన్ వ్యక్తులకు సహాయకంగా ఉంటుంది. వేగంగా కోలుకోవడానికి, కండరాల పనితీరును నిర్వహించడానికి అవసరమైన హైడ్రేషన్, శక్తిని పొందేలా చూస్తుంది. ఓఆర్ఎస్ఎల్ రీహైడ్రేట్ ం అనేది స్టెవియాతో రూపొందించబడిన తక్కువ కాలరీలు, తక్కువ చక్కెర హైడ్రేషన్ ద్రావణం. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు బాగా ఉపయోగపడుతుంది. ఈ ఎలక్ట్రోలైట్ పానీయం కేవలం నీటి కంటే వేగంగా హైడ్రేట్ అవుతుంది. ఇది సోడియం, పొటాషియం, క్లోరైడ్ వంటి ముఖ్యమైన ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. వృద్ధులు, మధుమేహ వ్యాధిగ్రస్తులలో ప్రత్యేకించి వివిధ పరిస్థితులలో డీహైడ్రేషన్ నుంచి కోలుకుంటున్న వారిలో హైడ్రేషన్ మద్దతుగా రూపొందించబడింది. ఓఆర్ఎస్ఎల్ అడ్వాన్జ్ కేర్ ఫార్మసీలు, ఈకామర్స్ అన్ని వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంది.

## పురపాలక సంఘంలో నీటి సరఫరా వీధి దీపాల పరిస్థితిపై అత్యవసర సమీక్ష

### తక్షణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి కమిషనర్ రవిబాబు ఆదేశాలు




నర్సీపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘంలో ఉన్న సచివాలయ అమెనిటీస్ సెక్రెటరీలు, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మరియు అసిస్టెంట్ ఇంజనీరు వారితో పురపాలక సంఘ పరిదిలో నీటి సరఫరా పరిస్థితి మరియు వీధి దీపముల పరిస్థితి పై కమిషనర్ పూడి రవిబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని కోరారు. ప్రస్తుతం వర్షాకాలము కావున కుళాయి నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు మంచి నీటి సరఫరా చేయవలెనని మరియు ఆమెనిటీ సెక్రెటరీలు ప్రతి రోజు నీటి పరీక్షలు నిర్వహించ వలెనని ఆదేశించుట జరిగినది. ఎక్కడైనా పైపు లైన్లు లీకులు ఉన్న యెడల తక్షణమే హాజరై సరి చేయవలసినదిగా ఆదేశించుట జరిగినది. ఎక్కడైనా కలుషిత నీరు వచ్చిన యెడల సంబంధిత సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్టణంలో వీధి దీపాలు అద్వానంగా ఉన్నాయని కౌన్సిలర్లు ద్రా ఫిర్యాదులు అందుతున్నాయని సమస్య ఉన్న ప్రదేశంలో వెంటనే సరి చేయాలని తెలిపారు. మరియు వీధి దీపములు నిర్వహణ విషయమై వార్డు అమెనిటీస్ సెక్రెటరీలు పర్యవేక్షణలో మరమ్మత్తులును వార్డుల వారీగా బాగుచేయటం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశమునకు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నారాయణ అసిస్టెంట్ ఇంజనీరు, వార్డు అమెనిటీస్ సెక్రెటరీలు మరియు సంబంధిత గుమాస్తాలు తదితరులు హాజరయ్యారు

## జిల్లాలో రూ.129 కోట్లు ఉపాధి హామీ బకాయిలు పెండింగ్

### -చేసిన పనికి బిల్లులు రాక కూలీలు ఎదురుచూపులు -బకాయిలు చెల్లించకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళనకు ప్రజా సంఘాల పిలుపు -ఎక్కడికక్కడ అధికారులను నిలదీస్తున్న కూలీలు -జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి

దేవరాపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు రూ. 129 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. సుమారు నాలుగు, ఆరు వారాల పాటు చేసిన పనికి బిల్లులు రాక కూలీలు ఎదురుచూపులు చూస్తున్నారు. తక్షణమే బకాయిలు చెల్లించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాలలో ఉపాధి హామీ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపడుతున్నారు. ఉపాధి హామీ బకాయిలు చెల్లించని అధికారులపై ఎందుకు కేసులు పెట్టకూడదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న ప్రశ్నించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పది హేను రోజులకు ఒక్కసారి బిల్లులు చెల్లించకపోతే సంబంధించిన అధికారులపై కూలీలు కేసులు పెట్టుకోవచ్చునని గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ఉందని ఆయన పేర్కొన్నారు. పనులు నిలుపుదల చేసినప్పటికి నాలుగు వారాల నుండి ఆరు వారాలు వరకు బిల్లులు చెల్లించవలసి ఉందని అటువంటిప్పుడు బిల్లులు చెల్లించని అధికారులపై కూలీలు ఎందుకు కేసులు పెట్టకూడదన్నారు. తక్షణమే బిల్లులు చెల్లించకపోతే జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో చేపట్టేందుకు ఉపాధి కూలీలు సన్నద్ధమవుతున్నారు.జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి మండలంలోని (9,33,74,655) వి. మాడుగుల మండలంలోని (7,1978483), అచ్చుతాపురం మండలంలోని (2,24,104,85), బుచ్చయ్యపేట మండలంలోని (6,35,950,72), చీడికాడ మండలంలోని (4,39,109,98),దేవరాపల్లి మండలంలోని (2,78,898,60) గోలుగోండ మండలంలోని (10,78,812,56), కె కోటపాడు మండలంలోని (4,38,564,21), కశింకోట మండలంలోని (5,30,631,41) కోటవురట్ల మండలంలోని (7,20,929,28), మాకవరపాలెం మండలంలోని (6,29,590,77), మునగపాక మండలంలోని (4,97,79,808.), నక్కపల్లి మండలంలోని (11,96,30,279), నర్సీపట్నం మండలంలోని (3,08,927,37),



నాతవరం మండలంలోని (8,64,119,08) పరవాడ మండలంలోని (1,7,96,538,1), పాయకరావుపేట మండలం లోని (1,84,74,660), రాంబిల్లి మండలంలోని (3,80,55,940), రావికమతం మండలంలోని (4,83,40,290), రోలుగుంట మండలంలోని (4,65,098,68), యస్. రాయవరం మండలంలోని (6,56,06919), సబ్బవరం మండలంలోని (3,72,85,595), యలమంచిలి మండలంలోని (3,42,092,39) మొత్తం జిల్లా వ్యాప్తంగా (129,23,473,71) రూపాయలు బకాయిలు ఉన్నాయి.బకాయిలు చెల్లించ వలసిన ప్రభుత్వం కూలీలు కడుపు మాడుస్తుందని పలు ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. ఇప్పటికే తట్ట, గునపాం, పార, మంచినీళ్లు మెడికల్ కిట్టులు, టెంట్ లు, వేసవి అలవెన్స్ సౌకర్యాలు అన్ని కట్ చేయడం జరిగింది. చేసిన పనికి అయిన సక్రమంగా బిల్లు చెల్లిస్తారా ! అంటే అవికూడా సక్రమంగా చెల్లించడం లేదన్నారు. ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడూ లేదని వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కొరత విధించిందని ఈ సంవత్సరం 86 కోట్లుకు కుదించి కూలీలు ఉసురు పోసుకుందని అన్నారు. పవన్ కల్యాణ్ లాంటి వారు గ్రామీణాభివృద్ధి శాఖమంత్రిగా ఉండి,కూలీలకు బిల్లులను రాబట్టక పోవడం అన్యాయమన్నారు. వెంటనే ఉపాధి హామీ బకాయిలు చెల్లించక పోతే జిల్లా వ్యాప్తంగా అందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు.

## బాగా చదివివిద్యార్థులు ఉన్నత స్థితికి రావాలి

నక్కపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు అనేకమందిని ఆదర్శంగా తీసుకుని మంచి ఫలితాలు సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నక్కపల్లి, కొక్కిరాపల్లి తాళ్లపాలెం, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదివిన పదో తరగతి ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన వారిని సత్కరించారు పాఠశాలకు నలుగురు విద్యార్థులు చొప్పున సత్కరించి ప్రోత్సాహకాలు అందజేశారు. బి ఆర్ అంబేద్కర్ గురుకులాల ఉమ్మడి విశాఖ జిల్లా కో- ఆర్డినేటర్ రూపవతి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా కో -ఆర్డినేటర్ రూపవతి , అప్పా ఫౌండర్ అండ్ అధ్యక్షులు పిల్లా చంద్రం మాట్లాడుతూ అందరూ బాగా చదువుకొని అంబేద్కర్ సావిత్రీబాయి పులే అబ్దుల్ కలాం వంటి వారు ని ఆదర్శంగా తీసుకుని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గురుకులాల ప్రిన్సిపాల్ సువర్ణ, గ్రేస్ , మాణిక్యం, ఉపాధ్యాయులు, అప్పా ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు



పులగల రాము , అనకాపల్లి అధ్యక్షుడు యాదగిరి పాండు రంగ, ఉపాధ్యక్షుడు గంటేడి దేవుడు, అప్పా కమిటీ సభ్యులు కే .కృష్ణ, రాయి వెంకట రమణ , నక్కపల్లి రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లీదండ్రులు పాల్గొన్నారు.

## గొల్లవానివలసలో పౌష్టికాహారం ప్రదర్శన

### -అంగన్వాడి వర్కర్లు సూర్యకుమారి, భవాని, స్రవంతి, శారదల, ఆధ్వ ర్యంలో కార్యక్రమం -గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



గరుగుబిల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని గరుగుబిల్లి మండలం మరు పెంట పంచాయతీ పరిధిలోని గొల్లవానివ లస గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. అదేవిధంగా తల్లిపాలు వారోత్సవాలు సందర్భం గా కార్యక్ర మం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా అంగన్వాడీ వర్కర్లు గొట్టాపు సూర్యకుమారి, గొట్టాపు భవాని, రాజాన శారద, తూముల స్రవంతిల ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. పౌష్టికాహారం ప్రదర్శనలో భాగంగా కాయగూరలు, ఆకు కూరలు, పళ్ళు , తదితర వాటిని ప్రదర్శించారు. ఈసందర్భంగా పౌష్టి కాహారం యొక్క ఆవశ్యకతను గర్భిణీలు, బాలింతలకు వివ రించారు. అనంతరం జరిగిన సమావేశంలో అంగన్వాడి వర్కర్లు గొట్టాపు సూర్యకుమారి ,గొట్టాపు భవాని, రాజాన శారద, తూముల స్రవంతి, మాట్లాడుతూ గర్భి ణీలు , బాలింతల్లో, రక్తహీనతను నివారిం చేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టి కాహారం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది గుంట్రేడ్డి పుష్ప, అంగన్వాడి సహాయకులు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రాగన్ ఫ్రూట్ పంటతో అధిక లాభాలు ఎమ్మెల్యే బండారు



కే కోటపాడు, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: మండలంలోని ఏ కోడూరు గ్రామం లో లెక్కల కోటేశ్వరరావు అనే రైతు ఆధునిక పద్ధతిలో డ్రాగన్ ఫ్రూట్స్ పండిస్తు న్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు ఉద్యానవన శాఖ అధికా రులను వెంటపెట్టుకొని, డ్రాగన్ ఫ్రూట్ పంటను పర్యవేక్షించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, ఈ పంట లాభదా యకంగా ఉంటుందని, మరికొంత మంది రైతులు ముందుకు వచ్చేలా ఉద్యానవన శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. అలాగే ఈ పంట వేయడం వల్ల ఏ విధంగా లాభాలు చేకూరుతాయో రైతులకు అవగాహన కల్పించాలని ఆ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈయన వెంట రైతు లెక్కల కోటేశ్వరరావు అవతార మూర్తి, మల్లేశ్వరరావు, బత్తి వెంకటరమణ, సబ్బవరపు రాము నాయుడు, బుల్లిదొర, ఉద్యానవన శాఖ అధికారిని, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కింతాడ మాజీ సర్పంచ్ నరసింహనాయుడును పరామర్శించిన ఎమ్మెల్యే బండారు



కే కోటపాడు, జూన్ 3, మేజర్‌న్యూస్: గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు ను మాడు గులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కింతాడ ఆయన స్వగృహంలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ గా పాల్గొనాలని సూచించారు ఈయనతో మాజీ ఎంపీపీ సబ్బవరపు రామునాయుడు సర్పంచులు జామి నారాయణమూర్తి,ఆర్లి బుల్లు దొర, బండారు ప్రసాద్, మీసేవ కన్నం నాయుడు, మరియు ఎస్ఐ జనసేన బిజెపి నాయకులు మరియు కింతాడ పంచాయతీ తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

## పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి పాలు అందించాలి



కే కోటపాడు, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: తల్లిపాల విశిష్టతపై పలువురు గర్భిణీలకు, బాలింతలకు స్థానిక ఐసిడిఎస్ ప్రోజెక్ట్ సూపర్వైజర్ జి.ఆదిలక్ష్మి అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శనివారం ఉదయం చౌడువాడ అంగన్వాడి సెంటర్, ఆరు, లో అంగన్వాడి సిబ్బంది, మహిళా పోలీసులు, ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆదిలక్ష్మి మాట్లాడారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు అందించాలని తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని చెప్పారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి వర్కర్స్ సుబ్బలక్ష్మి, జగది, ఈశ్వరమ్మ, మంగ వేణి, ఏఎన్ఎం బండారు సన్యాసమ్మ,ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భార్యను హతమార్చిన భర్త అరెస్ట్

### సి ఐ రుద్రశేఖర్



డుంబ్రిగుడ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: భార్యను హతమార్చిన భర్త ను అదుపులో కి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్రశేఖర్ తెలిపారు. శనివారం డుంబ్రిగుడ పోలీస్ స్టేషన్ లోని విలేక రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు మండల పరిధిలోని పోతంగి పంచా యితీ బల్లుగుడ లోని గత నెల 31న జరిగిన బంగురు దేవి మృతి పై విచారణ చేసి నట్లు సి ఐ తెలిపారు. దేవి మృతి కి భర్త రాజకుమార్ గా గుర్తించమని చెప్పారు. నిందితుడు రాజకుమార్ ఒడిస్సా నుండి ఆంధ్రా వైపుగా వస్తున్నట్లు సమాచారం మేరకు జైపూర్ జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సి ఐ రుద్రశేఖర్ తెలిపారు. విలేకరుల సమావేశంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



డుంబ్రిగుడ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: ఈనెల ఒకటి నుంచి ఏడు వరకు జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రం లోని ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్స వాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయంలో తల్లిపాల వల్ల కలిగే లాభాలపై గర్భిణీలు,మహిళలకు అధికారులు అవగాహన పరచడంతో పాటు శానిటేషన్ పనులు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయ ఉమా, సిడిపిఓ నీలిమ, ఐసిడిఎస్, వైద్య సిబ్బంది, పి హెచ్ న్ రత్నకుమారి, హెచ్ వి పద్మ, పాల్గొన్నారు.

## వేంపాడు కొత్తూరులో తల్లి పాల వారోత్సవాలు ర్యాలీ



నక్కపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: మండలం లోని వేంపాడు శివారు వేం పాడు కొత్తూరు కేంద్రంలో పరిధిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గర్భవతులకు, బాలింతలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి తల్లి పాల ప్రాముఖ్యత, విశిష్టత, పుట్టిన గంటలపు బిడ్డకు తల్లిపా పట్టించాలి అని, తల్లి పాల యొక్క నియోజనాలన సూపర్వైజర్ సత్యవతి, పార్వతి, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, టీచర్ కామేశ్వరి, అంగనవాడి టీచర్ నాగజయ తదితరులు వివరించారు.

## ఎస్ఆర్ పేటలో తల్లిపాలు వారోత్సవాలుపై ర్యాలీ

### -అంగన్వాడి వర్కర్లు హైమావతి, శ్రీలత,ఆధ్వర్యంలో ర్యాలీ -తల్లిపాలు వారోత్సవాల ఆవశ్య కతను తెలియజేస్తూ ర్యాలీ



గరుగుబిల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా శనివారం పెదగుడబ పంచాయతీ పరిధిలోని సన్యాసి రాజుపేట గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం హైమావతి, ఎం శ్రీలత, వైద్య సిబ్బంది అరుణ కుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తల్లిపాలు వారోత్సవాల ఆవశ్య కతను తెలియజేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భం గా అంగన్వాడి కార్యకర్తలు హైమావతి, శ్రీలతలు, మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడంవల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని బిడ్డకు అనారోగ్యాల నుండి దూరం చేస్తుందన్నారు. తల్లిపాలుతో శిశు మరణాలు తగ్గించవచ్చని పేర్కొన్నారు. తల్లిపాలు శిశువుకు న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ సచివాలయ ఉద్యోగి గణేష్



నక్కపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో గాజువాక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నక్కపల్లి పట్టణానికి చెందిన ఆలేటి వీరభద్రరావు కు పింఛన్ సొమ్మును ఆసుపత్రికి వెళ్లి సచివాలయ ఉద్యోగి గణేష్ అందజేశారు. సకాలంలోదూర ప్రాంతం వెళ్లి పింఛన్ ఇవ్వడానికి నిబత్తత తో పనిచేసిన గణేష్ ని కుటుంబ సభ్యులు,కార్యదర్శి పివిపి రాజశేఖర్ లు, పలువురు అభినందించారు.

## వరద బాధితుల్ని ఆదుకోవాలి

### సిపిఎం కార్యదర్శి రెడ్డి వేణు



పార్వతిపురం రూరల్, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: సిపిఎం పాలిత రాష్ట్రమైన కేరళ లోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో 300 మందికి పైగా మృత్యువాతపడ్డారని, వందలాది మంది గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, అనేకమంది జాడ కానరావడం లేదని వరద బాధితులకు ప్రజలు సహృదయంతో చేయూతనిచ్చి ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపులు మేరకు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వివరాల సేకరణ శనివారం చేపట్టారు. ప్రజల సానుకూల దృక్పథంతో 8,800 రూ అందించారని వీటిని త్వరలో కేంద్రానికి పంపించి, కేరళ బాధితులకు అందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన కేరళ ప్రజలకు ప్రజలంతా అండగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి పూర్తిస్థాయి నిధులు అందించాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రానికి సంఘీభావంగా విరివిగా ఆర్థిక సహకారం అందజేసిన ప్రజలందరికీ సిపిఎం పార్టీ రుణపడి ఉంటుందని అన్నారు. జిల్లా ప్రజలంతా బాధితులకు ఉదారంగా క్రింది అకౌంట్కు విరాళాలిచ్చి సంఘీభావాన్ని ప్రకటించాలని కోరారు.నిధులు పంపాల్సిన వివరాలు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ, జిల్లా కమిటీ నాయకులు గొర్లి.వెంకటరమణ, బంకురు సూరిబాబు, రెడ్డి శ్రీదేవి, వి.ఇందిరా, జీ.తులసి, గౌరమ్మ, వరాలమ్మ, పి.రాజశేఖర్, పి.రాము తదితరులు పాల్గొన్నారు.

## పల్లి వీధిలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమం



పాయకరావుపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: పాయకరావుపేట పల్లివీధి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పాయకరావుపేట పీహెచ్సీ, హెచ్ ఎస్ నాగేశ్వరావు హాజరయ్యారు. తల్లిపాల పై బాలింతలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డలకు తల్లిపాలను ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యవంతులుగా ఉంటారని వివరించారు. బాలింతలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లివీధి అంగన్వాడీ కార్యకర్త కె.ఎన్ ఎస్ కుమారి, ఏఎన్ఎం భవాని, రవణమ్మ, ఆశ కార్యకర్తలు కుమారి, భవాని, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ విద్యకు అధిక ప్రాధాన్యత



బాడంగి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందని బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు శనివారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే నోట్స్ టెక్స్ట్ పుస్తకాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ హయాంలో విద్యార్థులు ఉన్నతమైనటువంటి స్థానాల్లో ఉండడానికి కావలసినటువంటి విద్యలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తుందని స్కిల్ డెవలప్మెంట్స్ కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్యం నేర్పి వారిలోని ప్రతిభను గుర్తించి ఆయా రంగాల్లో ఉద్యోగ కల్పన చేయడం జరుగుతుందని ఆయన అన్నారు సర్పంచ్ కండి రమేష్ ఎంపిటిసి దేవరపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాష్ కాలంలో ఈ కళాశాలకు ప్లానింగ్ జరిగిందని ఆయన కృషితోనే బాడంగిలో ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ మంత్రి సుజీకృష్ణ రంగారావు దీన్ని అభివృద్ధి చేశారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు జడ్పిటిసి రామారావు వైస్ ఎంపీపీ భాస్కరరావు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గారు పార్టీ కార్యదర్శి యల్ సత్యం సర్పంచులు టీ చిరంజీవి పద్మావతి టిడిపి నాయకులు గుణుపూర్ స్వామి నాయుడు గుణుపూర్ శ్రీనివాసరావు గాంధీఅధ్యాపకులు సూర్యనారాయణ కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలలో నూతన చట్టలపై అవగాహన

### కొయ్యూరు సీఐ పీవీ వెంకటరమణ

కొయ్యూరు, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: అల్లూరి జిల్లా కొయ్యూరు సీఐ పీ.వి వెంకటరమణ మరియు మంప ఎస్సై లోకేష్ కుమార్ మరియు సిబ్బందితో కలిసి బూదరాల్ల , మర్రివాడ పంచాయతీలలో గల సాకులపాలెం, లూసం గ్రామాలను సందర్శించి, గ్రామస్తులతో మీటింగ్ నిర్వహించి నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామస్తులకు గంజాయి సాగు అక్రమ రవాణా చేయడం నేరం అని తెలియపరచి గంజాయి జోలికి వెళ్లి ఊరికి కుటుంబానికి దూరమై ప్రశాంతమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. అలాగే గ్రామస్తులందరూ నాటు సారాలు తయారు చేయడం, త్రాగడం వంటి వాటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేసారు. గంజాయి కి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు పండించుకోవాలని, అందరూ కూడా మత్తు పదార్థాలకు





దూరంగా ఉండా లని,అలాగే యువతకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన, మరియు ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ మరియు ప్రతి వాహనానికి రికార్డులు వుండాలని, మైనర్లకు వాహనాలను ఇవ్వడం నేరమని అవగాహన కల్పించారు.

## ఆంధ్ర రిజర్వాయర్ కాలువ ద్వారా నీరు విడుదల

### -గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి -ఆంధ్ర రిజర్వాయర్ నీటిని విడుదల చేసిన మంత్రి -గత ఐదు సంవత్సరాలలో 14 కోట్లు ఖర్చులపై ఆరా





మెంటాడ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: గత ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రిజర్వాయర్ ప్రాజెక్ట్ కు విడుదలైన జైకా నిధులు 15.95 కోట్లు ఖర్చులపై ఎంక్వయిరీ వేస్తానని సంబంధిత అధికారులు మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదేశించారు. శనివారం మండలంలోని ఆంధ్ర రిజర్వాయర్ నీటి విడుదల సందర్భంగా పై విధంగా స్పందించారు. ఆంధ్ర రిజర్వాయర్ నుండి నీటి విడుదల చేసిన అనంతరం రైతుల సమావేశ సభలో మాట్లాడారు. ఆంధ్ర రిజర్వాయర్ పరిధిలో మెంటాడ, గజపతినగరం, బొం డపల్లి మండలాలకు సుమారు పదివేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. వర్షాధారపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు ఆంధ్ర జలాశయం గొప్ప వరంగా ఉంటుండగా గత ప్రభుత్వంలో ప్రాజెక్ట్ అభివృద్ధి , మరమత్తుల కొరకు జైక నిధుల 15.95కోట్లు ఖర్చుల అవతవకలు పై రైతుల ఆరోపణలను పరిగణలో తీసుకుని మంజూరైన నిధులు ఏ విధంగా ఖర్చు పెట్టారు ఏ పనులు చేశారు అనే వివరణ అధికారులు సరిగా చెప్పకపోవడం అధికారులు చెబుతున్న వివరణకు రైతులు వ్యతిరేకించడం నిధుల ఖర్చుల విషయంలో అవతవకులు జరిగాయని రైతులు చేసిన ఫిర్యాదు మేరకు మంత్రి సంధ్యారాణి ఆండ ప్రాజెక్ట్ ఖర్చులపై ఎంక్వైరీ వేయి నున్నట్లు సభాముఖిగా తెలిపారు. రిజర్వాయర్ నీరు విడుదల సందర్భంగా కనీసం జంగిల్ క్లియరెన్స్ కూడా చేయలేని దుస్థితిలో సంబంధిత అధికారులు ఉన్నారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం రైతులపై ముసలకన్నీరు కారుస్తూ రైతులు ప్రభుత్వం అని చెప్పుకొస్తూ మోసం చేసిందని గత ప్రభుత్వ పై విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వంలో అన్ని డిపార్ట్మెంట్ లోనూ అవినీతి మోసాలు జరిగాయని ప్రభుత్వ ఖజానాలో కనీసం డబ్బులు లేకుండా చేశారని ప్రతి వాటిపైన ఫోటో ముద్రించుకుని వేల కోట్లు వృధా చేశారని ఇలాంటి ఫోటో పిచ్చోడిని ఎప్పుడూ ఎక్కడ చూడలేదని ఎద్దేవ్ చేశారు. గత చంద్రబాబు పరిపాలనలో ఇదే జలాశయంలో చేప పిల్లలతో పాటు రైతులకు వలలు పనిముట్లు వెహికల్స్ సబ్సిడీపై ఇవ్వడం జరిగిందని అటువంటిది ఐదు సంవత్సరాలలో ఈ జలాశయం లో అటువంటి ఆనావాళ్లు లేకుండానే చేశారని సైకో ప్రభుత్వమని విమర్శించారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కార దిశగా ఆలోచిస్తానని ఈ జలాశయంపై సుమారు 9000 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని ఈ రిజర్వాయర్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రైతులు కి హామీ ఇచ్చారు. అనంతరం రైతులు వివిధ సమస్యలపై ఇచ్చిన వినత పత్రాలను సేకరించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, గెద్ద అన్నవరం, గొర్లె నాయుడు, డి ఈ పాండు, ఏఈ కృపారావు, ఇరిగేషన్ అధికారులు, టిడిపి నాయకులు, సర్పంచులు, ఎం పీ టీ సీ లు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి జ్వరం వచ్చింది..

### -పని వేళల్లో లేని వైద్యులు -రోగుల తో సిబ్బంది అనుచిత ప్రవర్తన -ప్రయివేటు ప్రాక్టీస్ పై వున్న శ్రద్ధ.. ప్రభుత్వ ఆసుపత్రి పై లేదు -పట్టించు కోని ప్రజా ప్రతినిధులు

సోంపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: సోంపేట మండల కేంద్రం గా వున్న 30 పడకల ఆసుపత్రి ని నూతనముగా కోట్ల వ్యయం తో నిర్మించారు. కాని ఇక్కడ ఎటువంటి సదుపాయలు లేవు రోగుల పరిస్థితి ఆగమ్య గోచరం వైద్యుడు వస్తాడో లేదో తెలీదు, సిబ్బంది ని అడిగితే సమాధానం ఉండదు, అత్యవసర సేవల నిమిత్తం సంప్రదించాలి అనుకుంటే ఫోన్ నెంబర్ లు వైద్యుని వివరాలు వుండవు, సిబ్బంది రోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు వర్ణనాతీతం అని చెప్పవచ్చు.. కాలు చెయ్యి తెగిన వ్యక్తి ఒకరు అలాగే రక్త పోటు తో కళ్ళు తిరిగి వున్న ముసలామే ఒకరు అక్కడ వున్న పాత చెక్క కుర్చీలో కూర్చున్నందు కు అక్కడి బీపీ చెక్ చేసి ఇంజక్షన్ చేయవలసిన నర్స్ సిబ్బంది తమ కుర్చీలో కూర్చొన్నారని శివాలెత్తి పోయారు.. వాస్తవానికి అక్కడ వున్న రెండు కుర్చీలు పాతవే ప్రత్యేకంగా సిబ్బంది కోసం వేసినవి కాదు అయినా సిబ్బంది వయోవృద్దులు,అందునా అత్యవసర





రోగుల పై ఇలా ప్రవర్తించడం ప్రశ్నించిన వారి పై దురుసుగా సమాధానం చెప్పడం మిక్కిలి ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇక టెస్ట్ లు విషయానికి వస్తే 99% బయటే చేస్తున్నారు.

టెస్ట్ రిపోర్ట్ లు ఇవ్వడానికి వైట్ పేపర్ ఉండదు,ఒక వేల వున్నా ప్రింటర్ పనిచేయదు, ఎక్సరే ప్రింట్ ఉండదు. మందులు విషయం లో అయితే పారాసిటమల్, ఐరన్, కాల్షియం ఒకటి అర వేరే టాబ్లెట్స్ తప్ప ఏమి వుండవు ఇతర మందులు కావాలంటే ప్రభుత్వ డాక్టర్ ల ప్రయివేట్ క్లీనిక్ లకు పోవాలి.. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న ప్రభుత్వ గణాంకాలు పై వైద్యుల పని తీరు పై ప్రజా ప్రతినిధులే స్పందించాల్సిన అవసరం వుంది.

## ఎమ్మెల్యేను కలిసిన నరసన్నపేట మత్స్యకారులసంఘం అధ్యక్షుడు



పోలాకి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: ఈరోజు కత్రీవానిపేటక్యాంప్ ,కార్యాలయంలో, నరసన్నపేట పట్టణంలో శ్రీ శాంతమణి మత్స్యకారులసంఘం ప్రెసిడెంట్ నూతనంగఎన్నికైనకేవిటి యర్రయ్య, గౌరవ కమిటీ సభ్యులు నరసన్నపేట శాసన సభ్యులు బగ్గ రమణమూర్తిని కలిసి దృశ్యాలువతో సత్కరించడం జరిగిందిలి.

## వయనాడ్ వరదబాధితుల కోసం సిపియం విరాళాలు సేకరణ



కొత్తూరు, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: కేరళ రాష్ట్రం వయినాడ్ జిల్లా వరద బాధితుల సహాయార్ధం మండల కేంద్రమైన కొత్తూరు లో శనివారం సిపియం పార్టీ ఆధ్వర్యంలో లో విరాళాలు సేకరించారు. కేరళ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 300 మంది మృత్యువాత పడగా, వెయ్యి మందికి తీవ్ర గాయ్యాలయ్యాయని, ఇంకా కొండచరియలలో పడి అనేక మంది చిక్కుకొన్నారని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, సీనియర్ నేత సోమ శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం కారణంగా కేరళ రాష్ట్రంలో భారీ వర్షాలు వరదలు కారణం గావాయినాడ్ ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడి అనేక మంది నిరాశ్రయు లయ్యారని అన్నారు.దేశంలో అనేక మంది ప్రజా నీకం కేరళ ప్రజానీకానికి అండగా నిలుస్తున్నారని, వరద భాదితుల సహాయార్ధం కోసం సిపియం అండగా నిలుస్తూ మండల కేంద్రం లో విరాళాలు సేకరించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపి యం నాయకులు నిమ్మక అప్పన్న,యస్ తెల్లన్న , రమేష్ ,లక్ష్మణరావు , జనార్ధన్ , చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## బుడితిలో ఆక్రమణదారులకు మంచి నిర్ణయం

సారవకోట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: బుడితి గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా సుమారు 700 మీటర్ల పొడవునా దుకాణాలు, ఇళ్లు ఉన్నాయి. యజమానులు వీధి కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. దీంతో గత 15 సంవత్సరాలుగా కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు, పూడికను తొలగించడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో వర్షం పడితే మురుగు నీరంతా రహదారి మీద నుంచే ప్రవహిస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. సమస్యను గుర్తించిన సర్పంచి పొన్నాన శంకరరావు, ఎంపీటీసీ మెండ మురళీకృష్ణ శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేసి ఆక్రమణలు తొలగించాలని నిర్ణయించారు. పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు దుకాణ, ఇంటి యజమానులు మొత్తం 87మందికి నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో ఆక్రమణలు తొలగించకుంటే తామే తొలగిస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు.

## మద్యం సేవించి వాహనములను నడిపిన 29 మందికి జరిమానా

భీమునిపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: భీమిలి ట్రాఫిక్ పి. ఎస్. లిమిట్స్ లొ మద్యం త్రాగి వాహనములను నడిపిన ఇరవై తొమ్మిది మందికి (29) శ్రీమతి సౌజన్య, 15వ అడిషనల్ మెట్రోపోలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు , భీమిలి వారి ఎదుట హాజరు పరచగా మేజిస్ట్రేట్ 29 కేసులకు గాను ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తముగా 2,90,000/- రూపాయలు ఫైన్ ను విధించారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం



జలుమూరు, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని అచ్యుతా పురం మెడికల్ ఆఫీసర్ పి సుజాత అన్నారు. జలుమూరు మండలంలోని అచ్యుతా పురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల విశిష్టతపై గర్భిణీలు, తల్లులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. పుట్టినరోజు తల్లిపాలు తప్పనిసరిగా తాగించాలని సూచించారు. ఆమెతోపాటు అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సారవకోటలో 24 మంది సచివాలయ ఉద్యోగులకు నోటీసులు జారీ



సారవకోట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: సారవకోట మండలంలోని 24 మంది సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీవో రాంబాబు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మండలంలో 8,420 మంది సామాజిక భద్రత పింఛనుదారులు ఉండగా వీరికి పింఛను మొత్తాలు అందించడానికి 181 మంది సచివాలయ ఉద్యోగులను నియమించారు. ఈనెల 1న ఉదయం 5:30 గంటల నుంచి పింఛను మొత్తాలు అందించాలని సూచించినప్పటికీ 24 మంది ఉదయం 6:30 గంటల వరకు లాగిన్ కాకపోవడంతో చర్యలు తీసుకున్నామన్నారు.

## మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



నర్సీపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో నాతవరం ప్రాథమికారోగ్య కేంద్రం పరిధిలో గల సరుగుడు గ్రామంలో .సీనియర్ సివిల్ జడ్జి శ్రీ పఠాన్ షియాజ్ ఖాన్ గారు మరియు కో అర్డనేటర్ డా.ప్రశాంతి అద్వర్యం లో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ విపరీతంగా వర్షాలు పడడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు తెరలు వాడాలని. డెంగు మలేరియా టైఫాయిడ్ వంటే జ్వరాలు వలన ఇబ్బంది ఎదురవుతుందని జ్వరం వస్తే వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు పొందాలని ఆమె కోరారు. సరుగుడు ప్రాంతంలో వైద్య సేవలు ఎంతోమందికి ఉపయోగపడ్డాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడిమాంబకు వెండి వస్తువులు బహుకరణ



గొలుగొండ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: మండలంలో ఏ ఎల్ పురం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం , కోర్కెలు తీర్చే కల్పవల్లిఅయిన శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారికి భక్తులు వెండి వస్తువులు బహుకరించారు. ఏ ఎల్ పురం గ్రామానికి చెందిన తానారి శివ (ఆటో మెకానిక్) తానారి నాయుడు (ఎలక్ట్రిషన్) దంపతులు 50 తులాల వెండి వస్తువులను మరిడిమాంబ అమ్మవారికి శనివారం గొలుగొండ మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ సమక్షంలో అలంకరించారు. నూతనంగా నిర్మించిన మరిడమ్మ తల్లి ఆలయంలో భక్తులు బహుకరించిన వెండి వస్తువులు పలువురిని ఆకట్టుకుంటున్నాయి.

## అయ్యన్నతో ఆత్మీయ కలయి



గొలుగొండ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: రాష్ట్ర శాసనసభ అధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు నేడు కృష్ణ దేవి పేటలో జరిగే ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారని మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో గల మరిడిమాంబ ఆలయం వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమంలో ఆయన పాలొన్నారు నర్సీపట్నం ఎమ్మెల్యేగా చింతకాయల అయ్యన్నపాత్రుడు అనకాపల్లి పార్లమెంటు సభ్యులుగా సీఎం రమేష్ గెలుపొందడంతో ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు ఈ సందర్భంగా భారీ ఎత్తున మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో విశాఖపట్నం నుండి వైద్య నిపుణులు హాజరవుతారని అన్నారు క్యాన్సర్ చంటి పిల్లలు కళ్ళు గైనకాలజిస్ట్ వంటి ప్రధాన వైద్యనిపులు వస్తున్నారని దీంతో మండలంలో ఉన్న వివిధ గ్రామాల్లో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని మాజీజడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ ఈ సందర్భంగా కోరారు.

## వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

### -ఎంపీడీవో సూర్యనారాయణ వెల్లడి -పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు



గరుగుబిల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా అప్రమ త్తంగా ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్ లుతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ఉండేలా వైద్య సిబ్బందితో కలిసి తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. ఏగ్రామంలోనైనా వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్యాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాలరావు మాట్లా డుతూ ప్రస్తుత సీజన్ లో వ్యాధులు ప్రబలకుండా ఉండేం దుకు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్స వాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రతిశుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించా లని పేర్కొన్నారు. ఈసమావే శంలో గ్రామపంచాయతీ కార్యదర్శిలు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగిన తల్లిపాల వారోత్సవాలు



కొయ్యూరు, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: మండలం లో పలు గ్రామాల అంగన్వాడి కేంద్రాలలో యాదావిధిగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం సూరేంద్ర పాలెం, లూసం,ముకుడుపల్లి గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిచారు. ఈ కార్యక్రమము లో భాగం గా బాలింతలు కు పాలు ఇచ్చు విధానం,పాలు ఇవ్వటం లో మెలవకుల గురించి ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు.మరియు సంపూర్ణ పోషణ స్టాల్ పెట్టి గ్రామస్తులకు పోషణ గురించి వివరించారు.గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, గ్రామస్తులకు తల్లి పాల ప్రాముఖ్యత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ,ప్రైమరీ స్కూల్ టీచర్, సూపర్వైజర్ మహాలక్ష్మి సీడీపీఓ విజయకుమారి పాల్గొనటం జరిగింది.

## మత్స్యకారులకు అండగా నిలవండి



నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణ శ్రీ శాంత మణి మత్స్యకార సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ అధ్యక్షులు కేవిటి ఎర్రయ్య ఆధ్వర్యంలో సంక్షేమ సంఘ కార్యవర్గము సభ్యులు నరసన్నపేట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబును కలిసి పుష్పగుచ్చం అందించి దుశ్యాలువతో సన్మానించి,తమ సంఘానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. చేపల అమ్మకం వృత్తి ప్రధానంగా చేసుకుని జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించేందుకు నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకార కుటుంబాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చిట్టి బాబు హామీ ఇచ్చారు.